వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 1, అక్టోబర్, 2022 | 16 పేజీలు

## పత్తికొనుగోళ్లను సమన్వయంతో నిర్వహించాలి


జిల్లా కలెక్టర్ శివలింగయ్య

# అడ్డదారిలో ఆరోగ్యశ్రీ






- నిబంధనలకు పాతర
- అవినీతి జాతర
- పారామెడికల్ స్టాఫ్‌తోనే నిర్వహణ
- ప్రజారోగ్యంతో చెలగాటం
- వైద్యఆరోగ్యశాఖ నిద్రావస్థ
- కొరవడిన కనీసం పర్యవేక్షణ
- జిల్లాలో ఆరోగ్యమాఫియా
- సర్టిఫికెట్లు తనిఖీచేస్తే అక్రమాలు వెలుగులోకి

2 లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** ప్రజారోగ్యాన్ని అడ్డంపెట్టుకొని అడ్డగోలుగా సాగిస్తున్న ప్రయివేట్ వైద్యశాలలపై వైద్యఆరోగ్యశాఖ అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో జిల్లాలో వైద్యమాఫియా రాజ్యమేలుతోంది. ప్రయివేట్ వైద్యశాలల పనితీరుపై జిల్లా వైద్యశాఖ కనీసం పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో ఇక్కడ అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడుతున్న వైద్యశాలలు కేవలం అవినీతి అధికారులకు మామూళ్ళు పంచుతూ తప్పించుకుంటున్న దౌర్భాగ్యపరిస్థితి నెలకొంది. ప్రధానంగా జిల్లాలోని కొన్ని ఆరోగ్యశ్రీ వైద్యశాలలు అక్రమార్కుల సొంత ఎజెండాతోనే నిర్వహించబడుతున్నా అడిగేదిక్కే లేకుండా పోయింది.

## మేడారం అభివృద్ధి చెందాలి


రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డా.శంకర్‌నాయక్

16లో..

## నమ్మకమే కొంప ముంచింది




2లో..

- రూ10.54లక్షలు స్వాహా
- ఆర్ఎంసీ స్కూల్ పీఎఫ్ నిధుల గోల్‌మాల్
- ఉపాధ్యాయులకు, సిబ్బందికి శఠగోపం
- పోలీసులను ఆశ్రయించిన స్కూల్ యాజమాన్యం
- స్కూల్ యాజమాన్యానికి, పోలీసులకు నోటీసులు
- నకిలీ పత్రాలతో యాజమాన్యాన్ని మోసం
- నిందితుని కోసం పోలీసుల వేట

## జగదాంబ పెరల్స్ అండ్ జెమ్స్ షోరూం ప్రారంభం

2 లో..

నయీమ్‌నగర్, ప్రభాతవార్త: హన్మకొండలోని కేయూ క్రాస్‌రోడ్డు దగ్గర కాకతీయ యూనివర్శిటి ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా ఠాకూర్ ఎన్‌క్లీవ్‌లో హైదరాబాద్ నగరంలో పేరు ప్రఖ్యాతలు గాంచిన జగదాంబ పెరల్స్ అండ్ జెమ్స్ షోరూంను బీఆర్.నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా షోరూం యజమాని సరేందర్ గుప్తా-సుష్మాగుప్తా మాట్లాడుతూ తమ షోరూంలో నాణ్యమైన, ఉన్నతమైన ఆభరణాలను సరసమైన ధరలకు వినియోగదారుల అభిరుచి మేరకు జగదాంబ పెరల్స్ అండ్ జేమ్స్ షోరూంను హన్మకొండలో శుక్రవారం రోజున ప్రారంభించామన్నారు.



మీ వద్ద ప్రారంభించబడినది Jagdamba PEARLS & GEMS
హైదరాబాద్‌లో ప్రఖ్యాతి గాంచిన ఫ్యాషన్ జ్యూవెల్లరి షోరూం ఇప్పుడు మన హన్మకొండ జిల్లాలో



Opened By : TV5 NEWS Chairman B.R. Naidu
Jagdamba PEARLS & GEMS
పెరల్స్, వెండి ఆభరణములు, వన్ గ్రామ్ జ్యువెల్లరీ మా వద్ద లభించును
Visit us at our new location
Thakur Enclave, KUC Cross Road Circle, Hanamkonda District
✆: 9390080173, 9396531385
Our Branches in Hyderabad
Charminar | Punjagutta | Gachibowli | Miyapur

# నమ్మకమే కొంప ముంచింది

మంగపేట, ప్రభాతవార్త

సైబర్ నేరాలు పట్టణాల్లోనే అనుకుంటే అంతకు మించి గ్రామాలల్లో మోసాలు చేస్తున్నారు. కొంచెం కంప్యూటర్ మీద అవగాహన ఉంటే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు సైబర్ నేరగాళ్ళు వారిని తలదన్నేలా కమలాపురం ఆర్ఎంసీ స్కూల్‌లో ఇదే విధంగా జరిగింది. నమ్మిన వారినే నట్టేట ముంచాడు ఓప్రబుద్ధుడు, ములుగు జిల్లా, మంగపేట మండలం, కమలాపురంలో ఈసంఘటన జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా కమలాపురంలోని ఆర్ఎంసీ పాఠశాలలో కంప్యూటర్ ఉపాధ్యాయునిగా, ఒక పత్రికకు విలేకరిగా పని చేస్తూ కొన్ని సంవత్సరాలు నమ్మకంగా పని చేసి నమ్మకం కుదిరిన తర్వాత అతని నిజస్వరూపం చూపించాడు. నమ్మిన వాడే నమ్మకంగా ముంచాడు. సుమారు రూ10.54.076లక్షలు కాజేయడంతో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది లబోదిబోమంటున్నారు. గత 2సంవత్సరాలుగా ఆస్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి స ంబందించిన సంబందించిన పీఎఫ్ డబ్బులను ప్రతీ నెల స్కూల్ నుండే ఆన్‌లైన్లో కట్టేవాడు ఇదే క్రమంలో పీఎఫ్ కార్యాలయంలో ఒక అధికారితో పరిచయం పెంచుకుని మోసాలకు పాల్పడటం ప్రారంభించాడు. 38మందికి పీఎఫ్‌లకు గాను కేవలం ఇద్దరికి పీఎఫ్ డబ్బులు కట్టి మిగతా వారికి కట్టినట్లుగా ఫేక్ రసీదులు స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఇస్తూఉండే వాడని స్కూల్ యాజమాన్యం తెలుపుతున్నారు.

కమలాపురం ఆర్ఎంసీ స్కూల్‌లో గత 14స ంవత్సరాలుగా ఎంతో నమ్మకంతో పని చేయడంతో అతనికి కొన్ని పనులను అప్పగించడంతో వాటితో ఏవిధంగా మోసం చేయాలి అనే దానిపై దృష్టి సారించడంతో అతను అనుకున్నది సాధించాడు

ఎంతో కష్టపడి పిల్లలకు చదువులు చెప్పే టీచర్లు, స్వీపర్లు, డ్రైవర్లు, గేట్ కీపర్లు, చివరకు బాత్ రూమ్‌లు శుభ్రపరిచే సిబ్బంది డబ్బులు కూడా వదలకుండా కాజేశాడు. ఈవిషయాన్ని బయటకు రాకుండా కోవిడ్‌ను బూచిగా చూపించి పీఎఫ్ కార్యాలయానికి ప్రిన్సిపాల్‌ను వెళ్ళకుండా చేశాడు, కోవిడ్ సమయంలో ఇతరులతో ఫోన్ చేయించి మేము పీఎఫ్ కార్యాలయం నుండి మాట్లాడుతున్నామని ఎవరూ మాకార్యాలయానికి రావొద్దని, సర్వర్ సమస్యతో మెసెజ్‌లు రావని నమ్మకంగా ఫేక్ కాల్ చెప్పించడంతో వారు కూడా నమ్మారు. ఈపీఎఫ్ డబ్బులు అన్నీ కూడా ఒకే అక్కౌంట్ నుండి కడుతామని స్కూల్ యాజమాన్యం తెలుపుతున్నారు. అదే అక్కౌంట్ నుండి డబ్బులు మాత్రం ట్రాన్స్ ఫర్ చేస్తూ డబ్బు మాత్రం పీఎఫ్‌లు కట్టడం లేదు. గత మూడు నెలల క్రితం కొందరు ఉపాధ్యాయులకు పీఎఫ్ కట్టినట్లు మెసేజ్‌లు వచ్చాయి మళ్ళీ నెల మెసేజ్‌లు రాకపోవడంతో అనుమానం వచ్చిన ఉపాధ్యాయులు అతన్ని నిలదీయడంతో సర్వర్ సమస్య ఉందని చెప్పడంతో అనుమానం వచ్చి ప్రిన్సిపాల్‌కు పిర్యాదు చేశారు. వారు పీఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించగా అసలు గత 2సంవత్సరాలుగా పీఎఫ్‌లు కట్టడం లేదని మీకు నోటీసులు పంపిస్తున్నా పట్టించు కోవడం లేదని తెలుపడంతో అసలు విషయం బట్టబయలైంది. అతను స్కూల్‌కి నోటీస్‌లు రాకుండా మేనేజ్ చేశారు. అతన్ని పిలిచి అడగ్గా నాకు తెలియదు నేను వాడుకోలేదు, నాకు సంబంధం లేదని బుకాయించడంతో దీనిపై స్కూల్ యాజమాన్యం మంగపేట పోలీసును ఆశ్రయించగా అతన్ని పిలిచి నువ్వు డబ్బులు వాడుకున్నావు డబ్బులు కట్టాలని పోలీసులు చెప్పడంతో అతను పెద్ద ఎత్తున సంబందిత అధికారులకు పైరవీలు చేయిస్తున్నారని సమాచారం. గత నాలుగు రోజుల క్రితం కమలాపురం నుండి పారిపోవడంతో అతని గురించి పోలీసులు వెతుకుతున్నారు. అతను లాయర్ ద్వారా స్కూల్ యాజమాన్యానికి, పోలీసులకు, పోలీస్ అధికారులకు, మానవహక్కుల సంఘానికి తనను హింసిస్తున్నారని తనకు రక్షణ కల్పించాలని నోటీసుల్లో పేర్కొన్నాడు. తమకు అన్యాయం జరిగిందని తమ డబ్బులు కాజేసిన ద్రోహిని శిక్షించాలని, తమ డబ్బులు ఇప్పించాలని ప్రాదేయ పడుతున్నారు. అతను ఇవ్వకుంటే అతని ఇంటి ముందు ఆంధోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు. డబ్బులు కాజేసిన అతనికి బుద్ది చెప్పాల్సిన కొందరు విలేకరులు, గతంలో కమలాపురం గ్రామంలో కొంత మందికి చిట్టీల పేరుతో, వడ్డీకి తీసుకుని డబ్బులు ఎగ్గొట్టిన అవినీతి పరుడు ఆప్రబుద్దునికి సహకరింస్తూ ధైర్యం చెప్తున్నారని తెలిసింది. ఇప్పటికైనా ఆర్ఎంసీ ఉపాధ్యాయులు, సిబ్బంది డబ్బులు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# అడ్డదారిలో 'ఆరోగ్యశ్రీ"

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో వైద్యమాఫియా రాజ్యమేలుతోంది. ప్రజల ఆరోగ్యమే పెట్టుబడిగా కొన్ని వైద్యశాలల్లో సాగుతున్న అరాచకచర్యలు, అడ్డగోలు వ్యవహారాలపై పట్టించుకునే నాధుడేలేకుండా పోయాడు. దీంతో వైద్యశాలల్లో సాగుతున్న అనైతికమైన తంతుకు అడ్డేలేకుండా పోతోంది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక ప్రయివేట్ వైద్యశాల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు మచ్చుకు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. వైద్యఆరోగ్యశాఖలోని అవినీతి అధికారుల పనితీరు ప్రయివేట్ దందాకు సహకారంఅందించే రీతిలో ఉండటంతో ఆశాఖ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయివేట్ ఆసుపత్రులపై కనీసం కన్నెత్తిచూడని అవినీతి వైద్యఆరోగ్యశాఖకు ముడుపుల రూపంలో భారీగానే నజరానాలు అందుతుండటంతో సదరు అవినీతి అధికారులు వైద్యమాఫియాకు సలాంచేస్తున్న దుస్థితి జిల్లాలో నెలకొందనే భావన సర్వత్రావ్యక్తమౌతోంది.

### ఆరోగ్యశ్రీలో అంతా మాయే...

జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో కొన్ని వైద్యశాలల్లో నిబంధనలకు పాతర వేస్తున్నారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రమాణాలకు విరుద్ధంగా నడుస్తున్న వైద్యశాలలపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా అక్కడ అంతా అడ్డదారిలోనే వ్యవహారాలు నడుస్తూపోతున్నాయి. పలు ఆరోగ్యశ్రీ వైద్యశాలల్లో పారామెడికల్ స్టాప్‌తోనే నడిపిస్తున్నారు. సర్టిఫైడ్‌స్టాప్‌తోనే వైద్యశాలలు నిర్వహించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా నడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదట. ఆరోగ్యశ్రీ ఉన్న వైద్యశాలల్లో జిఎన్ఎం, జనరల్ నర్సింగ్, బిఎస్సీ నర్సింగ్ చేసిన వారిని నియమించకుండా కేవలం వారి సర్టిఫికెట్లు మాత్రం దగ్గర ఉంచుకొని తనిఖీలకు వచ్చిన సమయంలో చూపిస్తూ పబ్బంగడిపేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎమర్జెన్సీ చికిత్సల్లో సైతం పారామెడికల్ స్టాప్‌నే వినియోగిస్తూ , జనరల్ నర్సింగ్, బిఎస్సీ నర్శింగ్‌స్టాప్ నియామకానికి మంగళంపాడుతున్న పరిస్థితి ఉంది. ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో జీతభత్యాలు చెల్లించే విషయంలోనూ నిబంధనలు పాటిస్తున్న పరిస్థితి లేదనే ఆరోపణలు ఉన్నాయి. ల్యాబ్‌లో ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి బయోకెమిస్ట్రీ మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్‌వాళ్ళు ఉండాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వాళ్ళు లేకుండానే కొన్ని వైద్యశాలల్లో డిఎల్ఎంటి, డిఎస్ఎంఎల్‌టిలనే నియమించుకొని మమ అనిపిస్తున్నారు. ఆరోగ్యశ్రీ లాంటి వైద్యశాలల్లో తప్పనిసరిగా పేతాలజిస్టు బయోకెమిస్ట్రీ మైక్రోబయాలజిస్టు ఉండాలనే నిబందనను అసలు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. అర్హతలేని వారితో అడ్డగోలుగా వైద్యంచేస్తూ పోతున్న వైద్యశాలలపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ పట్టించుకోక పోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. వైద్యశాలల నిర్మాణాలకు సంబందించిన బ్లూప్రింట్‌కు విరుద్దంగానే కొన్ని నిర్మించడం విశేషం. ఎమర్జెన్సీ వైద్యశాలల్లో సెట్‌బ్యాగ్స్ ఉండాల్సి ఉండగాఅందుకు విరుద్దంగానే పలు వైద్యశాలలు ఉన్నాయి. ఓపెన్‌ప్లేస్ కూడా లేకుండా అంబులెన్స్‌లు తిరిగే స్థలంకూడా లేకుండా వాటిని రహదారులపైనే ఆపే వైద్యశాలలకు సైతం ఆరోగ్యశ్రీ అనుమతులు రావడంవెనక ఆంతర్యమేమిటో అనేది ఇట్టే అర్దంఅవుతోంది. ఇలా చెప్పుకుంటూపోతే జిల్లాలో కొన్ని ఆరోగ్యశ్రీ వైద్యశాలలు పూర్తిస్దాయిలో నిబందనలకు విరుద్దంగా సాగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం విశేషం. జిల్లా వైద్యఆరోగ్యశాఖలో నిజాయితీపరులైన అధికారులు ఉంటే ఆరోగ్యశ్రీ ఆసుపత్రులను చిత్తశుద్దితో తనిఖీలు చేస్తే అనేక అక్రమాలు వెలుగుచూసే అవకాశాలు ఉంటాయి.

# జగదాంబ పెరల్స్ అండ్ జెమ్స్ షోరూం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం పురోహితులచే పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ అధినేత సర్వేష్ గుప్త-అధితి గుప్త మాట్లాడుతూ మా షోరూంలో ముత్యాలు, వెండి, వన్‌గ్రాం బంగారు ఆభరణాలు, కుందన్ జ్యూవెల్లరి మా ప్రత్యేకతలు అని తెలిపారు. ఈ ఆభరణాలను మాసంస్థ ద్వారా హన్మకొండలోని వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిక గుప్తా, సుశీల్‌గుప్తా, పుష్పగుప్తా, అరుణ్‌గుప్తా, సంజనగుప్తా తదితరులు పాల్గొన్నారు.







# రానున్న రోజుల్లో బిజేపి అధికారంలోకి రావడం ఖాయం

వేలేరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

రానున్నరోజుల్లో తెలంగాణలో బీజేపి అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదాసి వెంకటేష్ అన్నారు. మండలంలోని లోక్యాతండా గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజు అధ్వర్యంలో చేపట్టిన గ్రామ సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆద్వర్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని అన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఉన్న లోక్యంతండా గ్రామం ఎమ్మెల్సి పల్లా రాజేశ్వర్ రెడ్డి సొంత మండలం అయునప్పటికి గ్రామంలో సరైన ఇండ్లు అంతర్గత రోడ్లు లేక తండా వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వర్షా కాలంలో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపొవడం వలన మురుగు నీరు ఏర్పడి ప్రజలకు సిజనల్ వ్యాదులు వస్తునాయని పెన్షన్లు అర్హులకు రావడం లేదని అన్నారు. ఇప్పటికైనా స్దానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు అదికారులు తండా వాసుల సమస్యలను సరిష్కరించాలని లేనియెడల బీజెపి ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం కొందరిని పార్టీ కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నీయోజకవర్గ కో కన్వీనర్ గురిజాల వీరన్న బూూత్ కమీటీ అధ్యక్షులు మురావత్ రాజు వీరన్న సంపత్ మోహన్ సాంబయ్య గణేష్ విజయ్ రమణ వినోద భద్ర కూరపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.



# హెచ్.ఆర్.సి కౌన్సిల్ మండల ఉపాధ్యక్షులుగా మురావత్ రాజు నియామకం

వేలేరు సెప్టెంబర్30 ప్రభాతవార్త:

మండలంలోని లోక్యతండా గ్రామనికి చెందిన మురావత్ రాజును మానవ హక్కుల కౌన్సిల్ మండల ఉపాధ్యక్షులుగా నియామిస్తు తెలంగాణ రాష్ట్ర చైర్మ రాజారపు ప్రతాప్ నియామక పత్రంలో సామాజిక అంశాలపై రాజు పనీతిరుకు మెచ్చి ఈ బాధ్యతను అప్పగిస్తున్నట్లు తెలిపారు. సామాజిక చైతన్యం సమన్యాయం కోసం రాజుకు రాష్ట్ర హెచ్.ఆర్.సి కౌన్సిల్ తోడుగా ఉంటుందని తెలిపారు. అనంతరం రాజు మాట్లాడుతూ సబ సమాజ అభివృద్దికి తన వంతు కృషి చేస్థానని తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన హెచ్.ఆర్.సి రాష్ట్ర కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ రాజారపు ప్రతాప్ కైన్సిల్‌కు కృతజ్ఞతలు తెలియజేఊశారు. ఈ కార్యాక్రమంలో హెచ్.ఆర్.సి వేలేరు మండల అధ్యక్షులు కీర్తి సురేష్ ముష్కుల రాజిరెడ్డి లకావత్ రవి భూక్య రవి మరావత్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు మృతిచెందిన సురేందర్ భౌతికకాయాన్ని సందర్శించిన మంత్రి

దేవరుప్పుల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



మండలంలోని దుబ్బతండా గ్రామంలో గురువారం సాయంత్రం లకావత్ సురేందర్ అనే వ్యక్తి వ్యవసాయ పొలం వద్ద మేకలు మేపుతుండగా అకస్మాత్తుగా పిడుగుపడి మృతిచెందగా శుక్రవారం జనగామ ఏరియా ఆస్పత్రిలో సురేందర్ మృతదేహాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించికుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. సురేందర్ లేని లోటు కుటుంబానికి, పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబాన్ని అన్నివిధాలుగా అండా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెరాస మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్, సీనియర్ నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బస్వమల్లేశం పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పాలకుర్తి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులసంక్షేమంకోసం కృషి చేస్తుందని ఎల్లరాయిని తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లరాయిని తొర్రూరులోని పీఏసీఎస్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం సొసైటీలు పనిచేస్తున్నాయని రైతులకు రుణాలు సకాలంలో అందిస్తున్నట్లు చెప్పారు. రైతులను దళారుల నుంచి కాపాడేందుకే సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో బ్యాంక్ సీఈవో ఎం.రణదీర్, డైరెక్టర్లు పోగు రాములు, ఈర్ల రాజు, ముస్కు సుధాకర్, అంజయ్య, నర్సమ్మ,కాంతమ్మ, రైతులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో 34మేకలు మృతి

### - దాదాపు ఆరులక్షల మేర ఆస్తినష్టం



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

మండలంలోని తాటికొండ గ్రామ శివారున పిడుగు పాటుతో 34మేకలు మృతిచెందిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. రెవెన్యూ అధికారులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన రాపోలు మధుసూదన్‌రెడ్డి, భూషిరెడ్డి మల్లారెడ్డి అనే రైతులకు చెందిన మేకలు రోజువారిగా వ్యవసాయ క్షేత్రం వద్ద మేత మేస్తున్న క్రమంలో ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడడంతో దాదాపు 34మేకలు అక్కడికక్కడే మృతిచెందాయి. శుక్రవారం ఉదయం వ్యవసాయక్షేత్రానికి వెళ్లిచూడగా 34మేకలు విగతజీవులుగా పడి ఉండడం చూసి దిగ్భాంతి చెందారు.

## మోకు దెబ్బ జనగామ మండల నూతన కమిటీ ఎన్నిక

జనగామ రూరల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



మండలంలోని వడ్లకొండ గ్రామంలో మోకుదెబ్బ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా గౌడజన హక్కులపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్‌పాల్గొని జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పేరును పెట్టాలని గౌడ కార్పోరేషన్ ఏర్పాటుచేసి 5వేల కోట్లు కేటాయించాలని పేద గౌడలకు గౌడబంధును ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా యూత్ అధ్యక్షులు నామాల రాజ్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, భైరు మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయానికి తలనీలాల వేలం ద్వారా రూ.17.1లక్షల ఆదాయం

పాలకుర్తి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 2022-23సంవత్సరం తలనీలాలు పోగు చేసుకొను హక్కు బహిరంగ వేలంపాట ద్వారా రూ.17,01,000 లక్షలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నండూరి రజనీకుమార్ తెలిపారు. శుక్రవారం దేవస్థాన కళ్యాణ మండపంలో తలనీలాలు పోగు చేసుకొను హక్కు, కొబ్బరికాయలు పూజాద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేకం, పూజాసామాగ్రి, వాహన పూజాసామాగ్రి మినహాయించి) బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఖమ్మం జిల్లా వైరాకు చెందిన బొజ్జల శ్రీనివాస్ రూ.17,01,000హెచ్చుపాట పాడి తలనీలాలు పోగు చేసుకొను హక్కు దక్కించుకున్నారు. గత ఏడాది తలనీలాల ద్వారా రూ.4.34లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది అదనంగా 12.67లక్షల ఆదాయం ఆలయానికి వచ్చినట్లు ఈవో తెలిపారు. కొబ్బరికాయలు పూజాద్రవ్యములు అమ్ముకునే హక్కు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కుకు నిర్వహించిన బహిరంగ వేలం పాటలో సరైన పాట రాకపోవడంతో అక్టోబరు 14కు వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు. వేలంపాటకు పర్యవేక్షకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, పాలకుర్తి సర్పంచ్ వి.యాకాంతరావు, ఎస్ఐ టి.శ్రీకాంత్, ఆలయ అర్చకులు పాటదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్లెంలో నూతన కాంగ్రెస్ గ్రామకమిటీ ఎన్నిక

లింగాలఘణపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీటకోడూరుసంపత్ అధ్యక్షతన గ్రామ యువజనకాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌నాయకులు మూర్తి,రమేష్, శేఖర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొల్లూరి మల్లయ్య, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాగా, నూతన గ్రామశాఖ అధ్యక్షుడుగా తిప్పారపు ప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఎల్లగోని శివ, నీలం వెంకటేశ్‌ను ప్రధాన కార్యదర్శిగా సిరిగిరి వెంకటేశ్‌లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## పిడుగుపాటుకు మేకలు మృతి

నెక్కొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



పిడుగుపాటుకు మేకలు మృతిచెందిన సంఘటన నెక్కొండ మండలంలోని అమీన్‌పేట గ్రామంలో చోటు చేసుకుంది మేకల పెంపకం దారు మునుకుంట్ల అనిత మేకలపై సాయంత్రం సమయంలో పిడుగుపడి మూడు మేకలు మృతిచెందగా సుమారు 20వేల నష్టం వాటిల్లిందన్నారు. దీంతో బాదితురాలు కన్నీటి పర్యాంతమైంది. కాగా బాదితురాలిని ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.

## మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు

పోచమ్మమైదానం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం 5వ డివిజన్ కొత్తూర్, 11వ డివిజన్ రంగంపేట్ మూన్‌లైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాతను గ్రేటర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను స్థానిక కార్పోరేటర్ పోతుల శ్రీమాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పోరేటర్ పోతుల శ్రీమాన్, 5వ డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, 11వ డివిజన్ అధ్యక్షులు గన్నారపు సంగీత్, నాయకులు వై. భాస్కర్; మహమ్మాద్ సమద్, మహమ్మద్ అజ్గర్, గద్దెల శివ, మారేపల్లి శివ, వసీం, మహేష్, దుర్గామాత అసోసియేషన్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారి చెవిని కొరికిన కుక్క

నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త





మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో ఓ పిచ్చికుక్క రెండేళ్ల చిన్నారి చెవును కొరకడంతో గ్రామంలో బయాందోళన నెలకొన్నాయి. ఈ సంఘటన గురువారం జరిగింది. కాగా ఆ చిన్నారని ప్రస్తుతం వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. గ్రామానికి చెందిన పస్తం లావణ్య-భుజంరావు దంపతుల రెండు సంవత్సరాల పాపపై కుక్క దాడి చేసి చెవును కొరకడంతో చెవి సగానికి ఊడిపోయింది. దీంతో ఆ తల్లిదండ్రులు చిన్నారిని వరంగల్‌కు చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. ఇట్టివిషయమై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు బయటికి పొక్కకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడాన్ని పలువురు విస్మయం వ్యక్_ం చేశారు.

## వైశ్యసంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

జఫర్‌గడ్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నెలవైన బతుకమ్మ సంబరాలను ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు పెద్దఎత్తున బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం హాలులో వినాయక కమిటీ బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించింది. ఈసందర్భంగా జఫర్‌గడ్, హిమ్మత్‌నగర్, సాగరం తదితర గ్రామాల నుంచి మహిళలు, యువతులు పెద్దఎత్తున తరలివచ్చి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఇమ్మడి మాధవి, అంచూరి కమల, కమల,శ్రావ్య, మానస, అంబిక, మాధవి, అనిత, ఆర్యవైశ్యసంఘం నాయకులు బోనగిరి శ్రవణ్‌కుమార్, ఇమ్మడి అశోక్, గందె సీతారాములు, అంచూరి యుగంధర్, దొడ్డారమేష్, పాలకుర్తి రాజయ్య,దాంశెట్టి రామయ్య పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

జఫర్‌గడ్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

జఫర్‌గడ్ మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన రడపాక కోరమల్లు అనారోగ్యంతో మృతిచెందడంతో కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించారు. మృతిచెందిన విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యేరమేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, చిన్నపెండ్యాల సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, జనగామ యాదగిరి, ఇల్లందుల సుదర్శన్, గాదెపాక చిరంజీవి పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SURESHBABU KARENGULA alias K Suresh Babu S/o Babu Rao Karengula residing at 5-3-105 Maruthi Nagar Kothur Janda Hanamkonda Warangal Telangana 506001 have changed my name to KANGALA SURESH BABU.
(Ro.No.32631)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# పరకాల వార్త

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

మహముత్తారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త




సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలకేంద్రంలో శుక్రవారం పోలీస్ కానిస్టేబుల్‌లు మహేష్, నవీత రాణీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..రోజురోజుకు పెరిగి పోతున్నా సైబర్ క్రైమ్ నేరాల పట్ట ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏఒక్కరూ కూడా తమయొక్క బ్యాంకు ఖాతా వివరాలను తెలుపకూడాదని, వారి ఖాతాలకు సంబంధించిన వివరాలను గోప్యతగా ఉంచుకోవాలని సూచించారు. ఈఅవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత పాల్గొన్నారు.

## హాస్టల్ సిబ్బందికి ఓరియంటేషన్ ప్రోగ్రాం

భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో హాస్టల్ సిబ ్బందికి ఓరియంటేషన్ ప్రోగ్రాం శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ఆదేశాల మేరకు పట్టణంలోని మైనార్టీ కాలేజిలో నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో జిల్లా స్థాయి సంక్షేమ హాస్టల్స్ సిబ్బందికి పాయిజన్ కేసులను నిరోదించే విధానం, హాస్టల్ మేనేజ్‌మెంట్ అంశాలలో శిక్షణ తరగతులను నిర్వహించారు. జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ బుర్ర సునిత, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి సునిత, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌లు ఆకుతోట రజిత, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### ఎంపిపి జినుగు అనిమిరెడ్డి

రాయపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



పౌష్టికాహారంతో గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక మాసం కార్యక్రమం, గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, పిల్లలు పోషఖ విలువలు కలిగిన పాలు, గ్రుడ్లు, పప్పుదినుసులు పెడుతున్నట్లు తెలిపారు. గర్భిణీలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, గారే నర్సయ్య, ఎంపిటిసిలు బిల్లా రాధిక, ఐత రాంచందర్, సీడీపీవో భాగ్యలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి, చైల్డ్‌లైన్ అధికారి మమత, అంగన్వాడీ టీచర్లు ఐత విజయరాణి, ఐత కృష్ణవేణి, గారే కవిత, చంద్రకళ, శశికళ, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్‌ల ఫోరమ్

రాయపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన, మంచినీటిని అందించడంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలవడమే గాక, వివిధ కేటగిరిలలో 13 అవార్డులు గెలుచుకున్న సందర్భంగా శుక్రవారం హన్మకొండ మంత్రి నివాసంలో పంచాయతీరాజ్ అభివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరమ్ మండల అద్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు గారే నర్సయ్య, సూదుల దేవేందర్, కందికట్ల స్వామి, కోదాటి దయాకర్, చెదుపాక కుమార్, కర్ర సరిత రవీందర్‌రెడ్డి, చిన్నాల తారశ్రీ రాజబాబు, గుడిపల్లి శ్రీలత, శ్రీనివాస్, అనీరెడ్డి, యాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు

పోచమ్మమైదానం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం 5వ డివిజన్ కొత్తూర్, 11వ డివిజన్ రంగంపేట్ మూన్‌లైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాతను గ్రేటర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను స్థానిక కార్పోరేటర్ పోతుల శ్రీమాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పోరేటర్ పోతుల శ్రీమాన్, 5వ డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, 11వ డివిజన్ అధ్యక్షులు గన్నారపు సంగీత్, నాయకులు వై. భాస్కర్; మహమ్మాద్ సమద్, మహమ్మద్ అజ్గర్, గద్దెల శివ, మారేపల్లి శివ, వసీం, మహేష్, దుర్గామాత అసోసియేషన్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సతీష్ జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



ముల్కనూర్ తెలంగాణ స్థూపం దగ్గర ఎమ్మెల్యేసతీష్ బాబు జన్మదిన వేడుకలు టీఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యేజన్మదిన వేడుకలను మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జడ్పీ ఛైర్మన్ సుధీర్ ఎమ్మెల్యే కుమారుడు ఇంద్రనీల్ జడ్పీటీసీ వంగ రవి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్‌చేసి అభిమానులు స్వీట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలోఎంపీపీ జక్కుల అనిత రమేష్ వైస్‌ఎంపీపీ ఏ్రజా జిల్లా కో ఆప్షన్ సభ్యులు అధ్యక్షులు షరీఫుద్దీన్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాజురెడ్డి మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ లాజరస్ స్థానిక సర్పంచ్ మాడుగుల కొమురయ్య మాణిక్యపూర్ సర్పంచ్ వేల్పుల రవి రంగయ్యపల్లి సర్పంచ్ రాము ముల్కనూర్ గ్రామశాఖ అధ్యక్షులు శనిగరం సదానందం జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షురాలు బాలమనీ మండల టీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సత్యవతి సురేందర్ జిల్లా ఇంద్రనీల్ యువసేన అధ్యక్షులు గుడికందుల రాజు నర్సింగాపూర్ టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సుకుమార్, టీఆర్ఎస్ యువత అధ్యక్షులు గుడికందుల పూర్ణచందర్ పాల్గొన్నారు.

## రంగశాయిపేట రామాలయంలో మహాఅన్నదాన కార్యక్రమం

ఖిలావరంగల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



రంగశాయి పేటలోని చారిత్రాత్మక రామాలయంలో శ్రీరామ భజనమండలి ఆధ్వర్యంలో నిర్విహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు స్కంద మాత దేవీగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక 42వ డివిజన్‌కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్, కోడిపాక స్వరూపరాణి, రమాదేవి, బిట్ల వింద్యారాణి, సబితా కొల్లూరి స్వరూపారాణి, జమున, మీనా కుమారి, స్రవంతి, ఆశ, సోమ మనోహర్, అనిల్, చిదురాల భరత్, రాంబాబు, దేవులపల్లి శ్రీనాథ్, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ మారకపోతే మనుగడ లేదు

### -స్వాతంత్ర సమరయోధుడు రామేశ్వర్ సోషలిస్ట్ సిద్ధాంతం కలవాడు

### -జాక్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని బావుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వాతంత్ర సమరయోధుడు కోలా రామేశ్వర్ (94) కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో కోదండరాం మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు నిరుద్యోగులకు మనుగడ లేదని తెలంగాణలో దొరల పాలన నడుస్తుందన్నారు. తెలంగాణ మారకపోతే తెలంగాణలో మనుగడ లేదని ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ ప్రాంతంలో 1970లో ఎల్కతుర్తి ఒక చరిత్ర ఉందని చొక్కారావు మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు వారితోపాటు రామేశ్వర్ సోషలిస్ట్ పార్టీ సిద్ధాంతాన్ని పాటిస్తూ నిబంధనతో ఉండేవారని గ్రామంలో 150 మందికి ఇల్లు కట్టించి 500 ఎకరాలను భూమిలేని రైతులకు రామేశ్వర్ పంచి ఇచ్చిన చరిత్ర ఉందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అవకాశవాదులుగా మారుతున్నారని తెలంగాణ కోసం జాక్ ఆధ్వర్యంలో 1996లో విద్రోహ దినంగా పాటించిన సమయంలో ముఖ్యమంత్రి లేరని శ్రీ కృష్ణ కమిటీని ఏర్పాటు చేసి 2010లో సాగరహారం, 11 మందితో రాజీనామా చేసి అదిలాబాద్ నుంచి ఆలంపూర్ దాకా మానవహారం ట్యాంక్‌బండ్ మీద సహాయ నిరాకరణ ఉద్యమం మూడు వారాల పాటు చేసి మిలియన్ మార్చ్ సకల జనుల సమ్మె సెప్టెంబర్‌లో 40 రోజులపాటు చేయగా తెలంగానను సాధించుకున్నామని తెలంగాణలో సామాన్య మానవులకు మనుగడలేదని కోదండరాం అన్నారు. కోలజనార్ధన్ గౌడ్, జేఏసీ బీసీ జాతీయ ఉపాధ్యక్షులు వరంగల్ కోఆర్డినేటర్ సబ్బు కొమురెల్లి కోల ప్రకాష్, అశోక్ రవీందర్, కోల రమేష్ బైరి రమేష్, కోహినూర్ రంజిత్ తిరుపతి గట్టుయుగేందర్, అంబటి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి తదితరులున్నారు.

# సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఓబీసీ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ప్రభాతవార్త ప్రతినిధి-




రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నడిబొడ్డున ఆత్మగౌరవం భవనాలకు స్థలాలను కేటాయింస్తూ కోట్లాది రూపాయల భవన నిర్మాణానికి నిధులు మంజూరి ఇవ్వడంతో పాటు, శుక్రవారం ధర్నా చేసిన 23 కులాల కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వం ఓబీసీ కమిటి సోషల్ జెస్టిస్ మినిస్టర్‌కు పంపించినందున ఓబీసీ సాధన కమిటి కృతజ్ఞత అభివందనములు తెలియజేశారు. ఏకశిల పార్కు(ప్రొఫేసర్ జయశంకర్ పార్క్ ) హన్మకొండ స్థలంలో 23 బీసీ కులాల ఓబీసీ పోరాట సాధన కమిటీ లింగంపల్లికిషన్‌రావు కన్వీనర్(టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి) అధ్యక్షతన నాయకత్వంలో దాదాపు 2000 మంది 23 కులాల సంబందించిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాల, మతాల ఆచార వ్యవహారాల ప్రభుత్వమే ఒక పండగగా నిర్వహిస్తుందన్నారు. బీబీ పటేల్ ఎంపి ఆరెలను, వీర వైవ లింగాయత్ కులస్తులను ఓబీసీలో చేర్చాలని పార్లమెంట్‌లో ప్రస్థావించారు. కానీ 2016 నుండి నేటి వరకు బిజెపి పార్టీ తెలంగాణ ంా ్రష్ ం లో ని పార్లమెంట్ సభ్యులు కాని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సోషల్ జస్టిస్ మినిస్టర్ కాని నేటి వరకు ఈ 23 బీసీ కులాలను ఓబీసీలో చేస్తానని కే నీ స ం న్ై తి కే బాద్యతగా పత్రిక ప్రకటణ ఇవ్వలేదు కదా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకత్వం బండి సంజయ్, ఎంపి ప్రజా సంగ్రామ యాత్ర ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసమని నాలుగు బహిరంగ సభలు తెలంగాణ రాష్ట్రంలో న్విహించారు. కాని ఈ నాలుగు బహిరంగ సభలకు కేంద్ర మంత్రి కేంద్ర హోమ్‌శాఖమంత్రి అమీత్‌షా, ఇతర కేంద్ర మంత్రులు పాల్గొన్నప్పటికి ఏ ఒక్క కేంద్రమంత్రి ద్వారా బండి సంజయ్ పైన తెలిపిన బీసీ కులాలను ఓబీసీలో చేరుస్తామని కనీస హామి కూడా ఇవ్వలేదన్నారు. మునుగోడు ఉప ఎన్నికలలోపు 23 బీసీ కులాలను ఓబీసీలో చేర్చాలని లేకపోతే ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## ప్రశ్నిస్తే బూతులా..?

శాయంపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

శాయంపేట మండలకేంద్రానికి చెందిన వార్త పత్రిక విలేకరి సతీష్‌పై అసభ్య పదజాలంతో దూషించిన సర్పంచ్‌భర్త తాటికొండ రవికిరణ్‌పై చర్యలు తీసుకోవాలని టీయుడబ్ల్యుజె(ఐజేయు) శాయంపేట మండల ప్రధాన కార్యదర్శి తుడుం క్రాంతికుమార్ అన్నారు. శాయంపేట మండలంలోని తహారాపూర్ గ్రామ సర్పంచ్ తాటికొండ మౌనికభర్త రవికిరణ్ వార్త విలేకరిపై దురుసుగా ప్రవర్తిం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## కేయూసోషియాలజీ విభాగపరిశోధకురాలు బానోతు రేణుకకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకురాలు బానోతు రేణుకకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. బానోత్ రేణుక సోషియో ఎకనామిక్‌స్టేటస్ ఆఫ్ డిఫరెంట్లీ ఎబెల్డ్‌పర్సన్స్: ఎస్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై విభాగ ఆచార్యులు వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం కొండాపూర్ గ్రామానికిచెందిన డాక్టం బానోతు రేణుకను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

## ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామారావు

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆరేపల్లి గ్రామ సర్పంచ్ బూర్గుల రామారావు హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు మండల టీఆర్ఎస్ నాయకులు సర్పంచ్‌లు ఎంపీటీసీలు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .వారిలో పోరెడ్డి, రవీందర్ రెడ్డి, ఎంపిపి మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, ఎంపీటీసీలు చెవుల కొమురయ్య, దేవేందర్ రావు, తదితర టీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు శుభాకాంక్షలు తెలిపారు.

## గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా బుర్ర సురేందర్‌గౌడ్

ఐనవోలు,ప్రభాతవార్త

నందనం గ్రామంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు.ఆ సంఘం అధ్యక్షునిగా బుర్ర సురేందర్‌గౌడ్,ఉపాధ్యక్షునిగా దొనికెన యాదగిరిగౌడ్, కార్యదర్శిగా బుర్ర సదానందంగౌడ్,కోశాధికారిగా బండపెల్లి రాజుగౌడ్,డైరెక్టర్లు తాళ్లపల్లి ఆంజనేయులు,గొడిశాల అశోక్ ఆరెల్లి స్వామి,ముంజ వె ంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్ష ఉపాధ్యక్షులు బుర్ర ఎల్లగౌడ్,మండల సత్యం తదితరులు ఉన్నారు.

## వీసీకి కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోజరిగిన ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మీటింగ్‌లో యూనివర్శిటి కాంట్రాక్టు అధ్యాపకులకు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంపుదల చేయుటకు కృషిచేసినందుకు గాను యూనివర్శిటి కాంట్రాక్టు అధ్యాపకులకుసంఘ జాయింట్‌యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కేయూ వీసీ తాటికొండ రమేష్‌ను కలిసి శాలువాతో, పుష్పగుచ్చాలతో కృతజ్ఞతలు తెలియచేశారు. యూనివర్శిటీ అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌కు సహకరించాల్సిందిగా జాక్‌చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు కోరారు. కార్యక్రమంలో డాక్టర్ నిరంజన్, ఆశీర్వాదం, శ్రీనివాస్, జితేందర్, ఆరూరిసూర్యం, మాదాసి కనకయ్య, యాకయ్య, మామిడి లింగయ్య, ఫిరోజ్ భాషా షేక్, గోపీనాథ్, పుల్లరమేష్, సాంబశివరావు, రాజేశ్వరి, శ్రీధర్‌కుమార్‌లోధ్ పాల్గొన్నారు.

## శారీరక ధృఢత్వంతో ఉండండి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:




శారీరక ధృఢత్వంతో ఉండండి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఫిజికల్ డైరెక్టర్‌ల మీట్‌లో ముఖ్య అతిథిగా హాజరై విశ్వవిద్యాలయ వ్యాయామ అధ్యాపకులు, వివిధ కళాశాల వ్యాయామ ఇన్‌చార్జిలనుద్దేశించి మాట్లాడారు. శారీరక ధృఢత్వంతోనే మానసిక ధృఢత్వం సాధ్యం అన్నారు. విద్యార్థులలోక్రీడా ఆసక్తినిపెంపొందించాలన్నారు. క్రీడాకారుల ఎంపికలో పక్షపాత ధోరణి వద్దని, సాంప్రదాయ క్రీడలనుప్రోత్సహించాలని, ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా పనులను పూర్తి చేద్దాం అన్నారు.




## నేడు సీఎం కేసీఆర్ రాక

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే చల్లా

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



సీఎం కేసీఆర్ నేడు హన్మకొండ పట్టణంలోని ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభానికి విచ్చేయనున్న నేపథ్యంలో మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి ఆవరణంతో పాటు, సభస్థలి, ఎలిప్యాడ్ ప్రదేశాలను సందర్శించి బందోబస్తు చర్యలపై ఆరా తీశారు. వారి వెంట ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంబందిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయిని

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



దేవి నవరాత్రి శరణావరాత్రుల ఉత్సవాల సందర్భంగా 11వ డివిజన్, రంగంపేట్ మూన్ లైట్ అసోసియేషన్ ఆద్వర్యంలో హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్, పోతుల శ్రీమాన్, ఐదవ డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, 11వ డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత, నాయకులు వై.భాస్కర్, మహమ్మద్ సమద్, మహమ్మద్ అజ్జర్, గద్దల శివ, మారెపల్లి శివ, వసీం, మహేష్, దుర్గామాత అసోసియేషన్ మండలి సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైరిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్ మేనేజ్మెంట్‌పై అవగాహన

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:




హైరిస్ ్క గ్రెగ్నెన్సీ ట్రాకింగ్ మేనేజ్మెంట్‌పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎఎన్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు. ఐదు రోజుల పాటు కొనసాగుతున్న ఈ కార్యక్రమం శుక్రవారం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సూపరిండెంట్ విజయలక్ష్మి, డా.బి.సాంబశివరావు మాట్లాడుతూ హైరిస్క్ ప్రెగ్నెన్సీ పై నేర్చుకున్న అంశాలను అందరు తమ విధుల్లో అమలు పరుస్తూ గర్భిణీలకు నాణ్యమైన గర్భిణీ సేవలు అందించాలని, మాతృమరణాలు జరగకుండా గర్భిణీల్లో జరిగే ప్రమాద సంకేతాలు అందులో ముఖ్యంగా గర్భిణీ సమయంలో డయాబెటిస్, రక్తహీనత హైపర్ నెన్షన్, గర్భ సమయంలో రక్త స్రావం, కోవిడ్ 19పై అధికంగా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ జిఎంఎహెచ్ డా.సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.




## సమగ్రమైన చట్టం వచ్చే వరకు పోరాడుదాం

### ఏఐఎఫ్‌ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేషం



**నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం వచ్చే వరకు పోరాడుదామని ఏఐఎఫ్‌ఎస్‌టియు నూతన రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం అన్నారు. శుక్రవారం నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలోని హమాలీ కార్మికులు ఏఐఎఫ్‌టియు న్యూ సంఘంలో చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోట్లాది మంది కార్మికులు పని చేయడం జరుగుచున్నదని, అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనం అమలు కావాలనీ, పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కానీ, యాజమాన్యాల ద్వారా కార్మికులకు ఎలాంటి సౌక్యర్యం లేకుండా శ్రమదోపిడికి చట్టం తెచ్చి కనీస వేతనాలు అమలు చేయాల్సిన పాలకులు కార్మికుల శ్రమను మరింత దోచుకొనుటకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. సమగ్ర చట్టం తెచ్చి కనీస వేతనాలు అమలు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సంఘంలో చెరిన వారు మండల పైడి, మండల రాజు, దేశిని రామ్మూరి, పొన్నాల రవి, బూసాని రాజు, సోనబోయిన కుమార్, బానోతు నర్సింహా, బానోతు దాంజ్య తదితరులు సంఘంలో చేరారు.

## వైయస్సార్ నేతల వ్యాఖ్యలపై పెద్ది ఫైర్



**నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ఆర్థిక వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుపై వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ సజ్జల రామకృష్ణా రెడ్డి, ఏపి ఐటి మంత్రి అమర్నాథంరెడ్డి చేసిన వాఖ్యలను ఎమ్మెల్యే పెద్ది తీవ్రంగా ఖండించారు. టీచర్ యూనియన్ సమావేశంలో మంత్రి చేసిన వాఖ్యలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. మంత్రి హరీష్‌రావు చెప్పింది. ముమ్మాటికి నిజం అందులో ఎలాంటి అవాస్తవాలు లేవు. ఆయన మాట్లాడిన సందర్భం వేరన్నారు. తెలంగాణ ప్రభుత్వం 73 శాతం ఫిట్మెంట్ ఇస్తే పక్క రాష్ట్రంలో 66 శాతం మించి ఇవ్వలేదు. కేంద్రం విధించిన షరతులకు తలొగ్గి మీటర్లు పెట్టి 7వేల కోట్లు తీసుకునప్పటికి ఫిట్మెంట్ ఇవ్వలేక పోయారని మంత్రి చెప్పారు. ఇది వాస్తమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను కించపరిచే విధంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడారని సజ్జల అనడం సరికాదన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు



**నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు దేవాలయ అధ్యక్షులు అంచూరి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రోజు రోజు కొనసాగుతూ అన్నపూర్ణ ధనలక్ష్మి, పూజా ఏర్పాట్లల్లో వాసవిమాతకి ఒక లక్ష 50వేల రూపాయల కరెన్సీ నోట్లతో అలంకరణ చేయగా 108 రకాల నైవేద్యాల ప్రసాదంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, వంగేటి గోవర్ధన్, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా, పబ్బ సుదర్శన్, దేవునూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కులవివక్షత లేని గ్రామం ముచ్చింపుల



**నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

స్థానిక తహసీల్దార్ దూలం మంజుల ముచ్చింపుల సర్పంచ్‌తో పాటు గ్రామస్తులను అభినందించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని ముచ్చింపుల గ్రామంలో కులవివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో కలిసి కట్టుగా ఉంటున్నారని సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి పేర్కొన్న సందర్భంగా తహశీల్దార్ మంజుల అభినందించారు. శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ముచ్చింపుల గ్రామంలో సర్పంచ్ సువర్ణ అధ్యక్షతన దళిత కాలనీలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని పౌరుల హక్కులను ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. అంతరిక్షంలోని మానవుడు అడుగుపెడుతున్న తరుణంలో కుల వివక్ష ఇంకా కొనసాగడం బాదాకరమని తహసీల్దార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అన్ని గ్రామాలకు అని ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ముచ్చింపుల గ్రామంలో కుల వివక్షతకు తావు లేకుండా అందరు కలిసి కట్టుగా ఉండటం గొప్ప మార్పని ఆమె అభినందించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎన్. విజయ్‌కుమార్, ఎస్ఐ నార్లాపురం రాజారాం ఉపాధిహామి ఏపివో వెంకటనారాయణ, ఎఈవో సాధన అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు, అనగారిన వర్గాల ఐక్య వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, సామాజిక వేత్త ఆకుల సాంబారావులు మాట్లాడుతూ ప్రతి దళిత గిరిజన గ్రామాలలో కుల వివక్షత పూర్తిగా నిర్మూలించబడినప్పుడే ఆ మహానుభావుడు అంబేద్కర్ కన్న కళలు నిజం అవుతాయని వారు పేర్కొని గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బొట్ల ప్రతాప్, పసుల స్వామి, మల్లక్క తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సుకే సహకార సంఘాలు

### రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఖానాపురం సహకార సంఘం



**ఖానాపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

రైతుల శ్రేయస్సు కోసమే సహకార సంఘాలు పనిచేస్తున్నాయని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో శుక్రవారం సాధారణ మహాజన సభ సమావేశాన్ని శుక్రవారం చైర్మన్ రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖానాపురం సహకార సంఘం 87లక్షల రూపాయల లాభాలను ధాన్యం కొనుగోలు విషయంలో సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలులో సహకరించకున్నా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మంత్రుల సహకారంతో పూర్తి కొనుగోలు జరిపామని సకాలంలో వారికి నగదు కూడా అందించడం జరిగిందన్నారు. క్రాప్ లోన్ క్రింద ఎకరానికి 50వేలు అందిస్తామని అన్నారు. ఇటీవల మండలంలో మూడు నూతన గోదాములు నిర్మించి రైతులకు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్‌చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, డీసీవో అసిస్టెంట్ రిజిస్టర్ జ్యోతి, సీఈవో అంజనేయులు, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, టిర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకట రామ్‌నర్సయ్యతోపాటు పాలకవర్గసభ్యులు, రైతులు, సొసైటిసిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులను సన్మానించిన ఎంపిపి

**ఖనాపురం, సెప్టెంబర్ 30,**



**ప్రభాతవార్త**

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం వృద్ధులను ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు సన్మానించారు. మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏసిపిడివో హేమలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమనవాణి, వైస్ ఎంపిపి ఉమా ఉపేందర్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వాడివేడిగా మండల సభ

### అన్నిశాఖల అధికారులను నిలదీసిన సర్పంచ్‌లు

#### ఉద్యోగాలు ఇస్తామని డబ్బులు వసూలు చేస్తున్న హెల్త్ అసిస్టెంట్



**ఖానాపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మండలంలోని నాజితండాలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకుల నుండి డబ్బులు వసూలు చేస్తూ వారిని మోసం చేస్తున్నారని నాజీతండా సర్పంచ్ బాలకిషన్ ఆరోపించారు. 90 రోజులకు ఒకసారి నిర్వహించే మండల సర్వ సభ్య సమావేశాన్ని శుక్రవారం మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. కొన్ని శాఖల అధికారులు నివేదికలు సమర్పించని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 23 శాఖలకు గాను కేవలం 9 శాఖల అధికారులు మాత్రమే నివేదికలు సమర్పించారని అన్నారు. మొదటగా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఐసిడిఎస్ అధికారి రమ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో నూతన భవనాలు మంజూరి అయ్యాయని స్థల సేకరణ జరిగినట్లయితే నూతన భవనాలకు పర్మిషన్ ఇప్పిస్తామని అన్నారు. అనంతరం ప్రజారోగ్యంపై మండల వైద్యాధికారి అరుణ మాట్లాడుతూ సర్పంచ్ బాలకిషన్ మాట్లాడుతూ ఆశా వర్కర్ నీలమ్మ సేవలు మాకు వద్దని అన్నారు. పేద ప్రజలను ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా మాయ మాటలు చెప్పి వారిని ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తుందని ప్రైవేటు ఆసుపత్రి వారు ఒక వ్యక్తికి మూడు వేల నుండి రూ.5వేల వరకు ఇస్తున్నారని తమ వంత పూర్తి ఆధారాలు ఉన్నాయని మండల సభలో వైద్యాధికారికి, ఎంపిపి చూపించారు. హెల్త్ అసిస్టెంట్ కూడా అడీషనల్ కలెక్టర్ పేరు చెప్పి అమ యువకుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. అనంతరం అశోక్‌నగర్ సర్పంచ్ కవిత మాట్లాడుతూ వైద్యాధికారుల సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అనా న్నరు. ఎన్‌సిడి స్టాఫ్ శ్రీవాణి తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుందని వైద్యం చేయించుకోవడానికి వచ్చిన వారి పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. అనంతరం విద్యుత్ అధికారి సంపత్ మాట్లాడుతూ కీర్యతండా సర్పంచ్ హట్యా మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు ఒకటి రెండు కుటుంబాలు చెల్లించపోతే గ్రామం మొత్తానికి కరెంటు ఎలా కట్ చేస్తారని విద్యుత్ అధికారులను నిలదీశారు. అనంతరం రేషన్ షాపుల్లో వారి ఇష్టానుసారంగా బియ్యం ఇస్తున్నారని సన్నబియ్యం వచ్చినా కూడా ఇవ్వకుండా లావు బియ్యాన్ని పంపిణి చేస్తున్నారని తహసీల్దార్ సుభాషిణికి ఫిర్యాదు చేశారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమనవాణి, మండల పవువైద్యాధికారి శ్రీలక్ష్మీ, వైస్‌ఎంపిపి ఉమా ఉపేందర్‌రెడ్డి, ఎంపిటిసిలు కవిత రామస్వామి, భారతి పూలు, సుబాన్‌బీమౌలానా, సర్పంచ్‌లు ఐలయ్య, సుమన్, పద్మ, వెంకన్న, అశోక్, చిరంజీవి, పద్మ తోపాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్‌తోనే ములుగు జిల్లా అభివృద్ధి

## సుధీర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో టిఆర్ఎస్ ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్

*ములుగు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*

ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ తోనే ములుగు జిల్లా అభివృద్ధి జరుగుతుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల అత్యవసరం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రవీణ్ మాట్లాడుతూ ములుగు ఎంపీపీ భర్త గండ్రకోట సుధీర్ తన పరిధి దాటి ప్రవర్తిస్తున్నారని, ఈ విషయంలో షోకాజు నోటీసులు ఇచ్చి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో పార్టీకి చెందిన ముఖ్య కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు,, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు ఏకగ్రీవంగా తీర్మాణించి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షునికి సుధీర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తన స్వలాభం కోసం భూ కబ్జాలు, అనైతిక పనులు చేపడుతూ పార్టీ పరువును దిగజార్చుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆసరా చేసుకొని మండలంలోని పలువురికి పథకాలను వర్తింపజేస్తున్నానని అక్రమ వసూళ్లకు పాల్పడుతు పార్టీ ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆయన తెలిపారు. ములుగు మండలానికి ఆయన చేసిందేమి లేదని, కార్యకర్తల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు భూక్య పాప నాయక్, ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, లాల్, మాచర్ల ప్రభాకర్, ఆరెందుల రాధిక కుమార్, పంచోత్కుల పల్లె సర్పంచ్ మాలోతు రవీందర్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, మదనపల్లి సర్పంచ్ రాం నాయక్, ఇంచర్ల సర్పంచ్ మోరె రాజయ్య, రామచంద్రాపూర్ సర్పంచ్ హట్కర్ కల్పన రూప్ సింగ్, మండల యూత్ ప్రసిడెంట్ బైకాని సాగర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మామిడి అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చుంచు వెంకటేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోతు రాందాస్, పట్టణ ప్రధానకార్యదర్శి బల్గూరి నవీన్ నాయకులు నర్సింగరావు, పైడిమల్ల గోపి కృష్ణ, మాదం సాగర్, సురేందర్, భద్రయ్య, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తాడ్వాయి పీహెచ్‌సీలో బతుకమ్మ సంబురాలు

### -గ్రామంలోని మహిళలు ఆటపాటలతో అలరించెను
### -ఐటిడిఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రజలకు ఇష్టమైన బతుకమ్మ పండుగ సంబురాలను ఏజెన్సీ గ్రామాలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తాడ్వాయి లోని ఆరోగ్యకేంద్రంలో బతుకమ్మ సంబురాలను చేస్తున్నారు. వైద్యాధికారి దేవేందర్, నవ్యరాణి, కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్, అధ్యాపకులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామంలోని మహిళలంతా బతుకమ్మలతో ఆరోగ్యకేంద్రానికి చేరుకున్నారు. ఆడంబరాలతో బతుకమ్మ ఆటలు నిర్వహించారు. ఆటపాటలతో 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐటిడిఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. గ్రామంలోని మహిళలందరూ ఆరోగ్యకేంద్రానికి వచ్చి బతుకమ్మ ఆటల్లో పాల్గొన్నందున మాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. బతుకమ్మ ఆటకు ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామస్తులంతా రావాలని కోరారు. బతుకమ్మ ఆటకోసం విద్యుత్ సౌకర్యం, సాగునీటి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా జిల్లా అదికారి సంజీవరావు, సూపర్‌వైజర్ ఖలీల్, హెల్త్‌అసిస్టెంట్‌లు నాయక్, మొగిలిపల్లి ముత్తయ్య, చెలె తిరుపతి, మేడా అనిల్, సిబ్బంది, రాజేశ్వరి, గంగా, మంగా, చంద్రకళ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి

*ములుగు టౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

ములుగు జిల్లా సామాజిక న్యాయవేదిక ముఖ్య నాయకుల సమావేశానికి ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు పోరిక శ్యామల్ నాయక్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షుడు చల్ల లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మునుగోడులో సామాజిక న్యాయం అంటూనే అగ్రకులాలకు టికెట్ కెటాయించడం సరైందికాదని అన్నారు. మునుగోడులో అగ్రకులాల జనాభా దమాషా ప్రకారం 12 శాతం ఉండగా, రెడ్డికుల జనాభా 3 శాతం ఉన్నారని అన్నారు. కాంట్రాక్టు పనులకు ఆశపడి బిజేపికి అమ్ముడుపోయిన సందర్భంగా వచ్చిన ఎన్నికల్లో మునుగోడు ప్రజలు ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని అన్నారు. దళిత బహుజనుల శక్తిని ఎన్నికల్లో చాటి రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. బహుజన రాజ్యాధికారానికి మునుగోడు నుంచే శ్రీకారం చుట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోరే రవి యాదవ్, చాకలి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఓదెలు, బొల్లొని రామారావు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం ... ప్రాణదానం

### రక్తదాన శిబిరానికి యువత స్పందన అభినందనీయం
### జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం

*ఏటూరు నాగారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో నిర్వహించిన స్వచ్ఛంధ రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం .. ప్రాణ దానం అని అత్యవసర సమయంలో రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వారిమవు తామని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏటూరు నాగారంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ రోజు జరిగిన రక్తదాన శిబిరంలో యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువకులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డా. అప్పయ్య, సామాజిక వైద్యశాల సూపరిండెంట్ సురేష్ కుమార్, సీఐ మండల రాజు, ఎస్ఐ రమేష్, యువకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రారంభానికి ముస్తాబైన మాతా శిశు సంరక్షణ కేంద్రం - డయాలసిస్ కేంద్రం

### వైద్యఆరోగ్యశాఖ మంత్రిచే నేడు ప్రారంభం

*ఏటూరు నాగారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని సామాజిక వైద్యశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన మాతా, శిశు సంరక్షణ కేంద్రం మరియు డయాలసిస్ సెంటర్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నేడు ప్రారంభించ నున్నా



రు. ఏ జెన్సీ గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం సామాజిక వైద్యశాలలో గర్భిణులు, బాలింతలకు రక్షణగా 50 పడకల మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో నవజాత శిశువు ఆరోగ్యంతో పాటు తల్లి ఆరోగ్యానికి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రాను న్నాయి. ఏజెన్సీ ప్రాంత వాసులు డయాలసిస్ కోసం 106 కి. మీటర్ల దూరంలో ఉన్న వరంగల్‌కు వెళ్లాల్సి వస్తుడటంతో నిరుపేదలకు పెనుభారంగా మారింది. ఈ నేపథ్యంలో డయాలసిస్ రోగులకు డయా లసిస్ సెంటర్ అందుబాటులోకి రానుడటంతో ఏజెన్సీ వాసులకు వరంగా మారనుంది. ఈ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో అ ందుకు తగిన విధంగా వైద్య సిబ్బందిని నియమించి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏజెన్సీ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీమహాలక్ష్మీ అవతారంలో దుర్గాదేవి

### డబ్బుతో అమ్మవారికి అలంకరణ

*మంగపేట సెప్టెంబర్30, ప్రభాతవార్త*

మంగపేట మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో దుర్గామాతా అమ్మవారిని నిత్యం ఒక్కో రోజు ఒక్కో అవతారంలో అలంకరిస్తున్నారు. మంగపేట మడంలంలోని కమలాపురంలోని శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో పూజారి ప్రతాపురం వంశీకుమారా చార్యుల ఆధ్వర్యంలో 5వ రోజు అమ్మవారిని శ్రీమహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అదే విధంగా గ్రామంలోని బంగారు మైసమ్మ వద్ద అమ్మవారిని బాలత్రిపురా సుందరి అవతారంలో అలంకరించారు. పూజారి సుందూరు రామసుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు కాళ్ళు కడిగి వారికి నమస్కరించారు. అదే విధంగా మంగపేట మండల కేంద్రంలో ఉన్న శ్రీఉమాచంద్రశేఖర ఆలయంలో అమ్మవారిని లలిత త్రిపురా సు ందరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శన మిచ్చారు. ఆలయ అచ్చకులు నరేష్‌శర్మ, ఆలయ చైర్మెన్ కొలగట్ల నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

## విద్యార్థులకు వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
విద్యార్థులకు పాఠశాలలో ఇబ్బందులు తలెత్తకుండా కనీస వసతులు కల్పించాలని పాఠశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనిగపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు హరిజనవాడ కాలనీ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలకు తలుపులు, కిటికీలు, పేయింటింగ్, మరుగుదొడ్లు, వంటశాల, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థుల కోసం ప్రత్యేక హాలు, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ తదితర వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ హై, జెడ్పీ సీఈవో రమాదేవి, రోడ్డు భవనాల శాఖాధికారి తనేశ్వర్, గిరిజన ఇంజనీర్ అధికారిణి హేమలత, తహశీల్దార్ నాగభవాని, వార్డు కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, మార్నేని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బోదకాలు వ్యాది పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ప్రోగ్రామ్ అధికారి డా.మధుసుదన్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
ప్రజలు బోదకాలు మహమ్మారిపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.మదుసుధన్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో బోదకాలు వ్యాది గ్రస్తులకు అవసరమైన మందులు ఆరోగ్య సంరక్షణ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారి మాట్లాడుతూ ఈ వ్యాదిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగు చికిత్స తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దోమల వల్ల ఈ వ్యాది వస్తున్నందున దోమతెరలు వాడి చెత్తాచెదారం లేకుండా చేసుకోవాలన్నారు. ఈ వ్యాది తీవ్రత పెరిగితో ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. వా ్యది భారిన పడి ఇబ్బందులు పడేకంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాదావత్ విజేందర్, గ్రామసర్పంచ్ కుండె మల్లయ్య, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫి, వైద్యాధికారిని ఉషారాణి, దిలీప్, ఇన్‌చార్జి అసిస్టెంట్ శ్రీనివాస్, సూపర్‌వైజర్ సదానందం సిహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# దేవగిరిపట్నంలో ఫుడ్ సెఫ్టీపై ట్రైనింగ్ ప్రోగ్రాం

## ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అల్లెం అప్పయ్య



**ములుగు టౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
దేవగిరిపట్నంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో నాలుగు రోజులుగా ఫుడ్ సెఫ్టీ ఆర్గనైజేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య హాజరై మాట్లాడుతూ ఫుడ్ సెఫ్టీపై కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలత, కాలేజి ప్రిన్సిపాల్ వందన, స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, స్టాఫ్ నర్సులు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# తాటికాయలకు రూ. 20లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్సీ కడియం

**ధర్మసాగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
మండలంలోని తాటికాయల గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి రూ. 10లక్షలు మహిళా కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ. 10లక్షలు తన సీడీఎఫ్ నిధుల నుంచి మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంజూరుచేసిన ప్రొసిడింగ్ పత్రాన్ని శుక్రవారం అందజేసినట్లు తాటికాయల గ్రామ సర్పంచ్ పెసరు రమేష్ తెలిపారు. తాటికాయల గ్రామానికి రూ. 20లక్షలు మంజూరుచేసినందుకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి మా గ్రామస్థుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ పెసరు రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ననుబాల సోమక్క చంద్రమౌళీ, ఉపసర్పంచ్ బొల్లేపాక అన్నపూర్ణ కుమార్, తెరాస పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వల్లాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రభాకర్, వార్డు సభ్యులు, తెరాస సీనియర్ నాయకులు కనుకటి యాదగిరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శిధిలావస్తలో తహశీల్దార్ కార్యాలయం

## ప్రతిపాదనలు సిద్ధం చేయాలి... జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
గత కొన్ని సంవత్సరాల క్రితం జిల్లా కేంద్రంలో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం ప్రస్తుతం శిధిలావస్తలోకి చేరడంతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. శశాంక తహశీల్దార్ కార్యాలయం సందర్శించి భవనాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ వార్షల కారణంగా పూర్తిగా శిధిలావస్తకు చేరిందని భవనానికి సంబంధించిన సమగ్ర ప్రణాళికతో అవసరమెన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో కొమురయ్య, తహశీల్దార్ నాగభవాని, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### జవాబుదారీతనంతో అధికారులు విధులు నిర్వహించాలి

జిల్లాలోని అధికారులు బాధ్యతగా జవాబుదారీతనంతో తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, కస్తూర్బా గాంధీ విద్యాలయాల వసతి గృహాల, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్, డిప్యూటీ వార్డెన్, వంట సిబ్బందికి నాలుగు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా తరగతులలో కలెక్టర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి తమ కుటుంబాన్ని ఏవిధంగానైతే నడిపిస్తామో అదేవిధంగా విద్యాలయాలను కూడా నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా మైనార్టీ సంక్షమాధికారి డి. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జి. శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ హై, ఏటిడివో సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ యూత్ మండల కార్యదర్శిగా ఎర్ర సంపత్

**ధర్మసాగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన ఎర్ర సంపత్‌ను టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల కార్యదర్శిగా నియమించినట్లు స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు .ఈసందర్భంగా సంపత్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి అప్పగించిన ఎమ్మెల్యే రాజయ్యకు సహకరించినయువజన విభాగం నాయకులుమారపెల్లి ప్రసాద్, కమలేష్, తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భూపాలపల్లి వాసీకి రాష్ట్ర స్థాయి గుర్తింపు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బేతోజు హరిక్రిష్ణకు రూరల్ ఇన్నోవేషన్‌లో సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రమోటర్ ఆఫ్ ది ఇయర్ అవారు ్డ దక్కింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని గచ్చిబౌలి టి హబ్‌లో శుక్రవారం జరిగిన ఐటీ ఇన్నోవేషన్ సదస్సులో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బేతోజు హరిక్రిష్ణ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న 100 డిజిటల్ విలేజేస్ మోడల్ సీయస్సీ ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. గత కొన్ని సంవత్సరాలుగా రూరల్ ఎంపవర్మెంట్ క్రింద సీయస్సీ టీం చేసు ్తన్న సేవలకు గాను ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఐటీ అసోసియేషన్ అందజేశారు. అస్పిరేషనల్ జిల్లా అయిన జయశంకర్ భూపాలపల్లిలో 100 గ్రామాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధితో పాటు మారు మూల గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వ, ప్రభుత్వేతర సేవలు, బ్యాంకింగ్, సోషల్ సెక్యూరిటి సేవలను అందించటంలో ఈ కేంద్రాలు కీలక పాత్ర వహించాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎంఎల్‌సి పివి వాణి, ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, టిటా గ్లోబల్ ప్రసిడెంట్ సందీప్ ముక్తాల తదితరులు పాల్గొన్నారు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బేతోజు హరిక్రిష్ణకుమార్‌కు ఇటువంటి అరుదైన అవార్డు లభించటం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

# రైతులకు ఉపయోగంగా ఉండేందుకే నూతన భవన నిర్మాణం



## జెడ్పీ ఛైర్‌పర్సన్ ఆంగోతు బిందు

**బయ్యారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
రైతులకు సంబంధించిన అన్ని సౌకర్యాలు ఉపయోగంగా ఉండేందుకే ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ నూతన భవనాలు నిర్మాణం చేయడం జరుగుతుందని జెడ్పీ ఛైర్‌పర్సన్ ఆంగోతు బిందు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సొసైటీ బ్యాంకును జిల్లా సహకార బ్యాంకు ఛైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, సొసైటీ వైస్ ఛైర్మన్, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు సమితి మండల కోఆర్డినేటర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆంగోతు శ్రీకాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**ఐనవోలు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పర్వతగిరి సీఐ అనుముల శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండలంలోని పున్నేలు గ్రామంలో ఎస్సై గుగులోతు వెంకన్న ఆధ్వర్యంలో నేరనియంత్రణలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ అనుముల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గంజాయి గుట్కా మత్తు పదార్థాల నివారణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. యువత తప్పుదోవ పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించి వారి అలవాట్లను గమనిస్తూ ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారి భవిష్యతుకు బాటలు వేస్తుంటే యువత మాత్రం పెడదొవ పడుతున్నారన్నారు. ద్విచక్ర వాహనాన్ని నడిపేటప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. అజాగ్రత్తగా నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకొని కన్నా తల్లిదండ్రులకు కడుపుకొత మిగిల్చొద్దని కోరారు. సైబర్

# అనధికారిక నిర్మాణాలు, ప్రైవేట్‌హోర్డింగ్‌లను గుర్తించండి

## నగర మేయర్ గుండు సుధారాణి

## పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం



**పోచమ్మమైదానం, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని అనధికారిక నిర్మాణాలు, ప్రైవేట్ హోర్డింగ్స్‌లను గుర్తించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో నగరంలోని విచ్చలవిడిగా నిర్మిస్తున్న అనధికారిక నిర్మాణాలు, హోర్డింగ్స్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలు సులువుగా, వేగవంతంగా భవన నిర్మాణల అనుమతులు పొందుటకు రాష్ట్ర పురపాలక మంత్రి కేటీఆర్ టీఎస్‌బిపాస్ విధానం ప్రవేశపెట్టి భవన నిర్మాణాలకు టీఎస్‌బీపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 21 రోజులలోగా అనుమతులు మంజూరు చేయాలన్నారు. అనధికార నిర్మాణాలు జరగకుండా అధికారులు నిబంధనలు మీరిన వారిపై కఠినంగా వ్యవహరించాలని చైన్‌మెన్‌లు, టీపిబీఓలు వారి వారి డివిజన్లలో క్షేత్రస్థాయిలో ప్రతి రోజు తిరిగి అనుమతి లేకుండా నిర్మించే భవనాలు, డివియేషన్‌ల వివరాలుపై అధికారులకు తెలియజేసి అలాంటి నిర్మాణాలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా అనధికార హోర్డింగ్‌ల వివరాలను సేకరించి వాటిని క్రమబద్ధీకరించి బల్దియా ఆదాయం పెరిగేలా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, డీవియేషన్‌కు పోకుండా, అనధికార అంతస్థు కట్టకుండా టీడీఆర్‌లను ప్రజలు వినియోగించుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ అనుమతి పొంది, కమర్షియల్‌గా వినియోగించుకుంటున్న భవనాలను కూడా గుర్తించాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ అదికారులు సమన్వయంతో డాక్యుమెంట్ వెరిఫికేషన్, క్షేత్ర స్థాయిలో సైట్ ఇన్స్పెక్షన్ క్షుణ్ణంగా నిర్వహించిన పిదప నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎస్‌టీఎల్ బఫర్ జోన్లలో నిర్మాణాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉందన్నారు. ఈ సమీక్షలో సిటీ ప్లానర్ వెంకన్న ఉప కమీషనర్లు శ్రీనివాస్ రెడ్డి, జోనా, డీసీపీ ప్రకాష్ రెడ్డి, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రావు, బషీర్, సుష్మ, టీపీఎస్‌లు శ్రీకాంత్, అనిల్ కుమార్, తేజస్విని, రోజా రెడ్డి, వెంకట రమణ, సంధ్య టిపిబీఓ ఖాజా షరీఫ్, నరేందర్, రాజు, ఇరిగేషన్ ఏఈ అరవింద్, పాల్గొన్నారు.




## రోజు లలితా మహాత్రిపుర సుందరిగా శ్రీ భద్రకాళి దేవీ

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



తెలంగాణ ఇంద్రకీలాద్రిగా ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్న వరాత్రి మహోత్సవములు 5వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం అర్చకులు అమ్మవారిని శ్రీ లలితా మహా త్రిపుర సుందరి అవతారంలో అలంకరించి ప్రత్యే పూజలతో శ్రీ భద్రకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంల్లో భాగంగా శాస్త్రీయ సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అమ్మవారికి పల్లకిసేవ, శేష వాహన సేవలు నిర్వహించారు. శ్రీ భద్రకాళీ భక్త సేవా సమితి ఆధ్వర్యంలో రోజుకు సుమారు 10వేల మందికి నిత్యఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వాహన అధికారి శేషు భారతి తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చైర్మన్ శేషు, సూపరింటెండెంట్ విజయ్, ఆలయ అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రజల మొర ఆలకించండి

## దలితులకు ఇచ్చిన మాట సకాలంలో నెరవేర్చాలి

## ధలిత బందు పూర్తి స్థాయిలో విడుదల చేయాలి

## కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజారపు ప్రతాప్

**వేలేరు సెప్టెంబర్30 ప్రభాతవార:**

దలిత పక్షపాతి సిఎం కెసిఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి దలితులకు సకాలంలో న్యాయం చేయాలని తెరాస సీనియర్ నాయకులు కొలంబో ట్రస్ట్ వ్యవస్తాపకులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజారపు ప్రతాప్ కెసిఆర్ పర్యటన సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఫాదర్ కొలంబో మరణం తర్వాత ఫాదర్ చేపట్టిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తాను ముందుండి నడిపిస్తున్నానని తెలిపారు. తనను నమ్ముకున్న ప్రజలకు ఏదోఒకటి చేయాలని కొలోంబో ట్రస్ట్ స్తాపించి సుమారు ఐదువేల మంది అనాధలు విదవరాల్లు పేదప్రజలకు కూడు గూడుకోసం పెండ్యాల రహదారిపైన రాస్తారరోకో నిర్వహించడం జరిగిందన్నారు. అప్పటి కలెక్టర్ పోలీస్ అధికారులు రాస్తారోకోను విరమింప జేసి న్యాయం చేయిస్తామని ప్రభుత్వంతో మాట్లాడి మాటిచ్చి ఇప్పటి వరకు నెరవేరలేదని తెలిపారు. 2017లోనే కెసిఆర్ పిలుపు మేరకు టిఆర్ఎస్ పార్టీలో చేరానని అయినప్పటికి స్తానిక పేదప్రజలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం






చేశారు. పెండ్యాల పరిదిలోని విప్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విక్రయించిన దాదాపు మప్పై ఎకరాల అసైండ్ భూమిని భేషరతుగా రెగ్యులరైజ్ చేస్తానని ఇచ్చిన హామి ఇంకా నెరవేరలేదని ఆ స్థలాన్ని రెగ్యులరైజ్ చేసి విప్వకర్మ సంఘం ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్‌లో మిడికేర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆద్వర్యంలో నడిచే మెడికల్ కాలేజికి సంబందించిన ఉత్తర్వులు జారీ చేస్తే ఎందరో పేదప్రజానీకానికి ఉచిత వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరిగా ఎయిడ్స్ లెప్రసి పక్షపాతం మూగ వింటి వారికి ఐదువేల రూపాయలను పెన్షన్ గ్రాండ్ చేయాలని పేర్కొన్నారు. ధలిత పక్షపాతిగా కెసిఆర్ నిలవాలని ఈ ప్రజా సమస్యలు నెరవేర్చాలని ఆసిస్తూ విజ్ఞప్తి చేశారు.

# యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

## టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



**ధర్మసాగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

యువత వ్యాపారరంగాల్లో రాణించాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కరుణాపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజారపు బాలస్వామి నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలకోట అనిల్, ఉపసర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఘనంగా వీకే కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభం

## పాల్గొన్న మేయర్ దంపతులు, ఎమ్మెల్సీ



**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం దేశాయ్‌పేట రోడ్డు 22వ డివిజన్‌లోని వి.కే కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ దంపతులు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి వీ.కే కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ప్రజల ఆదరణతో పాటు నమ్మకాన్ని ప్రజలకు కలిగించినపుడే ఆ రంగం అభివృద్ధి చెందుతుందని అప్పుడే సంస్థ యామజాన్యానికి భవిష్యత్తులో సంస్థకూ పేరు ప్రఖ్యాతలు వస్తాయని వారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి దంపతులకు వి.కే సంస్థ యజమానులైన కుడికాల మాధవ్ విజయ్ కళ్యాణ్ పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, ప్రజాప్రతినిధులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, 22వ డివిజన్ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

**ఖిలా వరంగల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ఏఐసీసీ మాజీ అధ్యక్షులు బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర విజయవంతం కావాలని ఆశిస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గం కొండా దంపతుల ఆదేశాల మేరకు 37వ డివిజన్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో ఖిలావరంగల్ తూర్పు కోటలోని గ్రామ దేవతలయిన బొడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జూడో యాత్ర ఎన్నో గ్రామాల మీదుగా సాగుతున్న క్రమంలో గ్రామ దేవతల ఆశీస్సులు అతని సంపూర్ణంగా ఉండాలని అదేవిధంగా దేశ సమగ్రత కొరకు చేస్తున్న ఈ పాదయాత్రలో దేశ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గాను 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్న రాహుల్‌గాంధీకి ప్రజల దీవెనలతో పాటు గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్ పోచమ్మదేవాలయం కార్యదర్శి సిరబోయిన ఎల్లయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చ సంపత్ ఏసీరెడ్డి ప్రభాకర్ రఘు గడ్డం రాజు ఓబీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు మేడుదుల కుమార్ యాదవ్ ఎస్సీ సెల్ కార్యదర్శి కలకుట్ల కుమార్, మైనార్టీ సెల్ డివిజన్ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా, స్తానిక సీనియర్ కాంగ్రెస్ గడ్డం రాజు, తొంబరపు రాజు, గన్నారపు జార్జి ఏలియా నాయకులు తోట ప్రభాకర్ వెంకట మల్లు, రాజేందర్ ముక్కెర సాంబయ్య, శేఖర్ తదితరులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శాకాంబరీ రూపంలో అమ్మవారు

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర స్వామి దేవస్థానంలో అమ్మవారు శాకాంబరీ రూపంలో రూపాంతరంచెందారు. శుక్రవారం కొత్తకొండ దేవస్థానంలో దుర్గామాత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అర్చకులు అమ్మవారిని శాకాంబరీ రూపంలో శోభాయమానంగా అలంకరించి దర్శనం ఇవ్వడం జరిగింది. అమ్మవారిని ఈ రూపంలో శోభాయమానంగా అలంకరించి దర్శనం ఇవ్వడం జరిగింది. అమ్మవారిని ఈ రూపంలో పూజలు చేయడం వల్ల సస్యవృద్ధి ధ్యావృద్ధి జరిగే దేశం సబిక్షంగా ఉంటుందని శాస్త్రంలో చెప్పబడిందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ కిషన్ రావు, ఉప ప్రధానార్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు సదానందం అర్చకులు రాంబాబు శ్రీకాంత్ రమేష్ వినయ్ శరత్ చంద్ర శివకుమార్, సందీప్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా వయోవృద్ధుల దినోత్సవ ర్యాలీ

*జనగామ టౌన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:*

వయోవృద్ధుల వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం నెహ్రూపార్కు నుంచి బస్టాండ్ వరకు చేపట్టిన ర్యాలీని జిల్లా మహిళా శిశుసంక్షేమం దివ్యాంగుల సంక్షేమం వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారిని జయంతి జెండా ఊపి ప్రారంభించారు. వయోవృద్ధులకు తగిన గౌరవం ఇవ్వాలని వారికి సమాజంలో సముచిత స్థానాన్ని ఇచ్చి గౌరవించాల్సిన అవసరం ఉందని మహిళా సంక్షేమఅధికారిని తెలియచేశారు. ప్రతీ ఇంటిలో వయోవృద్ధులు ఉంటారని వారి సహకారంతోనే ఎటువంటి సమస్యలైనా అవలీలగా అధిగమించవచ్చునన్నారు. కుటుంబ పెద్దలను గౌరవించుకోవడం మన సాంప్రదాయం అన్నారు. ఈసంస్కృతి సాంప్రదాయాలను కుటుంబ సభ్యులందరికి చిన్నతనం నుంచే నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో వయోవృద్ధుల సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలియచేశారు. తమశాఖ పరంగా ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, సీఐ శ్రీనివాస్, సామాజిక కార్యకర్త సాదిక్, సీడీపీవోరమాదేవి, వయోవృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుక

### - ఎమ్మెల్యే రాజయ్య

*జఫర్‌గడ్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రాంతంలోని మహిళలందరికి సద్దుల బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తిడుగు, సాగరం గ్రామంలో ఆసరా పెన్షన్‌కార్డులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. అన్నికులాలకు అన్ని మతాలకు ఒకే విధంగా చూస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ ప్రాంతాన్ని సీఎం కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టు ద్వారా ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నారని, రైతుల బీమా, రైతుబంధు, కళ్యాణలక్ష్మీ, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అన్నారు. కార్య క్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, గుజ్జారి రాజు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, వైస్ ఎంపీపీ కనకయ్య, సర్పంచ్ చందర్, స్వప్న భాస్కర్, పరీన్‌రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.





## మీకు నేనున్నా....
## జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:*

లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికిచెందిన నీల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందారు. శ్రీనివాస్‌కు సొంత ఇల్లుకూడా లేకపోవడం చాలా బాధకరం.. శ్రీనివాస్ చనిపోయిన అనంతరం ఇల్లు లేకపోవడంతో ఒక గుడిసె వేసుకొని ఉన్న వైనం చూసి గ్రామ ప్రజలు, మండలంలోని ప్రజలు చలించిపోయారు. వారు వారికి తోచని సహాయాన్ని అందించారు. ప్రభుత్వం నుంచి కూడా సహాయం అందించాలని కోరారు. సంఘటన విషయమై తెలుసుకున్న జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి అక్కడికి చేరుకుని ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఈసందర్భంగా జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ అధైర్య పడవద్దని, అండగా తాను ఉంటానని హామీ ఇచ్చారు. తక్షణమే రూ.5వేలు ఆర్థికసాయంగా నగదుఅందచేశారు. అలాగే ఒకసంవత్సరం వరకు అద్దె ఉండటానికి సంబంధించి ఇల్లుచూసి అద్దె తానే చెల్లిస్తానని, ప్రభుత్వం నుంచి వచ్చే డబుల్‌బెడ్‌రూం, ప్రభుత్వ ఇళ్ల మొదటి విడతలోనే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే శ్రీనివాస్ ఇద్దరు పిల్లలను కూడా చదివించేందుకు పూర్తి బాధ్యత వహిస్తానని అన్నారు. దీంతో గ్రామస్తులు, స్థానిక ప్రజలు గుడివంశీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు.



## దేవీనవరాత్రోత్సవాలలో కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ప్రత్యేకపూజలు

*జనగామ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:*

జనగామ జిల్లాకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దేవినవరాత్రోత్సవాలలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. జనగామ గ్రెయిన్ మార్కెట్‌లో అభయాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీదేవి నవరాత్రోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప రెడ్డిని దేవాలయం కార్యనిర్వాహకులు ఆకుల వేణుగోపాలరావు ఆహ్వానించగా కమిటీ సభ్యులు శాలువాకప్పిసత్కరించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు మాశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి రవీందర్, గంప సీతారాములు, శర్విరాల ఉపేందర్, నోములరాజు, యూత్ కాంగ్రెస్ జనరల్‌సెక్రటరీ ఆకుల ప్రణయ్, కమ్మగాని శివ, నాగబండి వెంకటేశ్వర్లు, బుస్సి లింగమూర్తి, జిల్లా లక్ష్మీనర్సయ్యా, కుంచాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు. అనంతరం గిర్నిగడ్డ లక్ష్మీబాయి కుంటలో దేవినవరాత్రి ఉత్సవ పూజా కార్యక్రమంలో బాలరాజు, మహమ్మద్ ముజ్జు, గంధమల్ల కమలాకర్, ప్రవీణ్ దుర్గామాత మాలధారులు పాల్గొన్నారు.



## కందిపంటను పూతదశలో సంరక్షించుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:*

కందిపంటను పూతదేశలోనే సంరక్షించుకోవాలని జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ పి.సారంగం రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని కందిపంట మినీ కిట్ ప్రదర్శన క్షేత్రాన్ని రంగస్వామి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన రైతులకు తగిన సూచనలు చేశారు. కందిపంటలో పూతదశలో పురుగు ఉధృతి అధికంగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. కావున పూతదశలో ఉన్నప్పుడు వేపనూనె లీటరు క్లోరిపైరిపాస్ మిల్లి లీటరు 200లీటర్ల నీటితో కలిపి ఎకరాకు పిచికారి చేయాలని పేర్కొన్నారు. అలాగే మల్టీ కేను 2కేజీలు 200లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. 40మిల్లీ లీటర్ మేపిక్యాట్‌క్లోరైడ్‌ను 200లీటర్ల నీటితో కలపి పిచికారి చేస్తే అధిక దిగుబడి వస్తుందన్నారు. పూత, మొగ్గ, కాయదశలో నీటితడి ఖచ్చితంగా ఇచ్చినట్లయితే రాలిపోకుండా ఉంటుందన్నారు. మినికిట్ ప్రదర్శన క్షేత్రాన్ని జాతీయ ఆహారభద్రత మిషన్ పప్పు ధాన్యాల క్రిందకేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, వ్యవసాయ విస్తరణాధికారి దీపక్, లబ్ధిపొందిన రైతులు పాల్గొన్నారు.




## భజన భక్తులకు జ్ఞాపికలు.. శాలువాలతో సత్కారం

*రఘునాథపల్లి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:*

శ్రీ వాసవిమాత కన్యకా పరమేశ్వరిదేవి నవరాత్రోత్సవాల సందర్భంగా లగిశెట్టి భిక్షపతి బాలమణి (ఎల్‌బిబిట్రస్టు) ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య పట్టణ కమిటీ పర్యవేక్షణలో భజన భక్తులకు జ్ఞాపికలు, శాలువాలతో సత్కరించి కార్యక్రమాలు చేశారు. గౌరీ గణపతి పూజలతో అమ్మవారి కుంకుమ పూజలతో శుక్రవారం ఐదవరోజు స్కంద మాతపూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖిలాషాపురం, మండేలగూడెం, కంచనపల్లి భజన బృందాలు పాల్గొని అమ్మవారిపై, శివునిపై పలు దేవతస్వాములపై భజనలు చేసినట్లు శ్రీరామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షులు ఎం.సిద్దేశ్వర తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిపాక శ్రీనివాస్, అయిత జయరాములు, డి.యాదగిరి, ఎం.రాజు, చంద్రమౌళి, కె.రమేష్, ఎం.యాదగిరి, బత్తుల మల్లక్క, పులి ఆంజనేయులు, లింగంపల్లి కిషన్‌జి, గందె లక్ష్మయ్య, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పశుసంపదను కాపాడుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:*

మండలంలోని సముద్రాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి సౌజన్యంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని జనగామ జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ రోజురోజుకు పశుసంపద తరిగిపోతుందని, వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదేవిధంగా రోగాలబారినపడి పశువులకు సమాయానికి సరియైన వైద్యం, మందులు అందకపోవడంతో అవి మృతిచెందుతున్నాయని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ఉచిత మెగా పశువైద్య శిబిరం ద్వారా నాణ్యమైన వాటికి వైద్యం చేయించి ఉచితగా మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు ఉచితంగా పశువులకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండెవిమల, ఎంపీటీసీ వడిశాల సుగుణ, మార్కెట్ కార్యదర్శి జీవన్‌కుమార్, వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజన్‌బాబు, శ్యాంసుందర్, రాజ్‌కుమార్, హరీష్, వరుణ్, చిగురు సరిత, మండల పశువైద్యాధికారిని బి.మౌనిక, వైద్యసిబ్బంది జేవివో వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర రాజేష్, బుచ్చిరెడ్డి, ఆయాస్ పశుమిత్ర స్వప్న, రైతులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

## -చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్



చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని సిఐ పులి వెంకట్ గౌడ్, ఎంపిపి దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలకేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో దోస్తీలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడోత్సవాలను నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఫైనల్ క్రీడల్లో వారు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ వెంకట్ మాట్లాడుతూ..యువత పెడదారిన వెళ్లకుండా సన్మార్గంలో పయనించాలని సూచించారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు ముందుకు రావాలని కోరారు. మూఢనమ్మకాలపై ప్రజలకు గ్రామాల్లో అవగాహన కల్పించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. క్రీడల వల్ల శరీర ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అనంతరం ఎంపిపి, జెడ్పీటీసీ మాట్లాడుతూ..గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామానికి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. పోలీసులు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దోస్తి క్రీడలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పోలీసుల సేవలను కొనియాడారు. క్రీడాకారులు క్రీడాస్పూర్తిని ప్రదర్శించి, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించి, క్రీడాకారులను తయారు చేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వరుసగా నిలిచిన రాంనాగర్, గిద్దముత్తారం, చల్లగరిగ క్రీడాకారులకు మోడల్, షీల్డ్‌లు మరియు నగదు బహుమతులను బహుకరించారు. సమావేశంలో ఎస్సై కృష్ణ ప్రసాద్, ఎంపిటీసీలు కటుకూరి పద్మ, అనిల్, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా బట్టల పంపిణీ

పలిమెల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



పలిమెల గ్రామ పంచాయతీ సిబ్బందికి పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత- తిరుపతి పంచాయతీ సిబ్బందికి సద్దుల బతుకమ్మ, దసరా పండుగ కానుకగా బట్టలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...పంచాయతీ సిబ్బందిని తమ కుటుంబ సభ్యులుగా భావించి, ప్రతి దసరా పండుగకు ఇదే విధంగా బట్టలు పంపిణీ చేయడం పట్ల పంచాయతీ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

# గ్రామీణ క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తా

## -బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మల్హర్‌రావు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



గ్రామీణ క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తామని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలో కబడ్డీ కప్ టోర్నీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై టోర్నిని ప్రారంభించారు. ఈసందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ..క్రీడలు అంటే తనరు ఎంతో మక్కువ అని అన్నారు. మంథని నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ, నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు కొదువ లేదని అన్నారు. ఆర్థిక స్థోమత లేక ఎంతోమంది క్రీడాకారులు రాణించలేకపోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉండి ప్రోత్సహిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్కా మోహన్ రావు, మహాముత్తారం మండల అధ్యక్షుడు పిల్మరి సంపత్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండం మల్లారెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి బంటు శంకర్, నాయకులు తోట మధూకర్, బిజేవైఎం అధ్యక్షుడు అజ్మీర నవీన్, ఆర్గనైజర్ నూకల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తన్న సాంగ్ లోగో విడుదల

భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సత్తన్న సాంగ్ లోగోను నియోజక వర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణరావు విడుదల చేశారు. కాంగ్రేస్ పార్టీ వీరాభిమాని బుర్ర వినోద్ గౌడ్ భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ గండ్ర సత్యనారాయణరావుపై అభిమానంతో ప్రత్యేకంగా పాడిన పాట లోగోను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు జోగ బుచ్చయ్య, పి రాజేందర్, రజనీకాంత్, రంజిత్, ప్రసాద్, బుర్ర కార్తీక్, లింగరాజు, అవినాష్, అప్రోజ్, బన్ని, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# యువ చైతన్య యాత్రలో సంఘీభావం తెలిపిన జవ్వాజి

పలిమెల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



యువ చైతన్య యాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపినట్లు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ప్రకటించారు. యువజన నాయకులకు శాలువాలతో ఘన సన్మానం చేసి స్వాగతించినట్లు పేర్కోన్నారు. పాదయాత్ర చేయడం శుభ పరిణామమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పాదయాత్ర పుట్ట మధు గెలుపుకు దోహదపడుతుందని వ్యాఖ్యనించారు. యాత్ర నిర్వహించాలనే ఆలోచనకు పూనుకున్న యువ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పలిమెల మండలం నుండి పాదయాత్రలో యువత అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.

# కేటికే 8వ గనిలో మహాఅన్నదానం

భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని పలు గనులు, కార్మిక వాడలు, ఇతర ప్రాంతాల్లో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం అమ్మవారు త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సింగరేణి ప్రాంతంలోని కేటికే 8వ గని ఆవరణలో గల శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు, కార్మికులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమం సందర్భంగా హాజరైన భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావును ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కుడుదుల శంకర్ తదితరులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, వేల్పేర్ ఆఫీసర్ సాయి క్రిష్ణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు చెందిన ఫిట్ సెక్రటరీలు రాంచందర్, ఎం విజేందర్, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు జగత్‌రావు, జనగం శంకర్‌లు పాల్గోన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, కాళేశ్వరం, పలిమెల మండలాల్లో నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ ఏడిఈ డి.నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కోన్నారు. కావున ధన్వాడ, గంగారం, దామెరకుంట, రుద్రారం, వల్లెంకుంట, మల్లారం, పెద్దతూండ్ల, తాడిచర్ల, సూరారం, పెద్దంపేట, సర్వాయిపేట, మహాముత్తారం, బోర్లగూడెం, అన్నారం బ్యారేజ్ గేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని తెలిపారు. కావున సంబంధిత వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని పేర్కోన్నారు.

# పోడు భూముల సర్వే పట్ల అవగాహన

మహాముత్తారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దుంపిల్లపల్లి, బొగ్గులపల్లి గ్రామాలకు సంబంధించిన పోడు భూముల రైతులకు శుక్రవారం గ్రామ సభను స్థానిక సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పోడు భూముల సర్వే గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసమావేశంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, అటవీశాఖ బీట్ అధికారులు, వార్డు సభ్యులు పెద్దల సువర్ణ, కొరళ్ల సమ్మయ్య, పట్టుపాక వీరస్వామి, గర్రెపల్లి శ్రీనివాస్, ఆకుదారి రాజయ్య, ఎఫ్ఆర్‌సి కమీటి చైర్మన్ గుంటి సుశీల, తమ్మిడి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సింగారంలో బతుకమ్మ చీరల పంపిణీ

మహాముత్తారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని సింగారం గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీని నిర్వహించారు. ఈసందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు ఎర్నేని నర్సయ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడచులను దృష్టిలో పెట్టుకొని ఆడపడుచులకు అండగా ఉండేందుకు తెలంగాణ రాష్ట్రంలో సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ప్రతి ఒక్క మహిళకు బతుమ్మ చీరను అందించడం జరుగుతుందని పేర్కోన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షుడు బొబ్బిలి రాంబాబు, డీలర్ మొక్క లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నిర్ధేశిత లక్ష్యంపై దృష్టి సారించాలి

## -సమీక్షలో సింగరేణి డైరెక్టర్ బలరాం

*భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ మనుగడను దృష్టిలో ఉంచుకొని నిర్ధేశిత లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని ఆ సంస్థ డైరెక్టర్ ఎన్ బలరాం (ఫైనాన్స్ అండ్ పీపీ) అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా ఐఈడి అధికారి జోతి భూపాలపల్లి ఏరియా లక్ష్యం, సాధించిన ప్రగతి రానున్న రోజులలో చేయాల్సిన ఉత్పత్తి తదితర వివరాలను డైరెక్టర్‌కు వివరించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ రోజు వారి ఉత్పత్తి లక్ష్యాలను నిర్ధేశించుకొని రానున్న రోజులలో లక్ష్యసాధనకు అందరూ సమిష్టి కృషి చేయాలన్నారు. గత కొద్ది రోజుల క్రితం వర్షాల కారణంగా ఉపరితల గనులలో ఉత్పత్తి నిలిచిపోయినప్పటికి ప్రస్తుతం అట్టి పరిస్థితి లేనందున మరింత ఎక్కువగా ఉత్పత్తిని వెలికితీయాలన్నారు. కేటికే ఓసీపీ 02,03 గనులకు అవసరమైన భూసేకరణ విషయంలో సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఏజిఎం రామలింగం, జోతి, గ్రూప్ ఆఫ్ ఏజంట్‌లు ఎన్‌వి రావు, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్, జిఎల్ ప్రసాద్, డాక్టర్ పద్మజ, రజనీకుమార్, అజ్మీర తుకారాం, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి డాక్టర్ మృతికి టిఆర్ఎస్ నాయకుల సంతాపం

*భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్ గుమ్మల్లపల్లి శ్రీనివాస్ మరణించగా టిఆర్ఎస్ నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన పార్థీక దేహం వద్ద పుష్పగుచ్చం వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, మాజీ పీఏసిఎస్ చైర్మన్ మందల విద్యాసాగర్‌రెడ్డి, గ్రామ ఇంచార్జీ సర్పంచ్ ఎండి మైనోద్దిన్, పీఏసిఎస్ డైరెక్టర్ గౌడ మహేష్, జిల్లా నాయకులు పింగిలి రవీందర్‌రెడ్డి, పినిగాని నర్సయ్య, బండి శ్రీనివాస్, తిప్పని రంజిత్ పాల్గొన్నారు.

# నేడు బీఎంఎస్ సమావేశం

*భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా భారతీయ మజ్దూర్ సంఘ్ బ్రాంచీ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే సమావేశంలో గత నెల 19వ తేదీన కొత్తగూడెంలో జరిగిన తీర్మాణాలు, బిఎంఎస్ బలోపేతం తదితర అంశాలపై చర్చించటం జరుగుతుందని, ఈ సమావేశంకు బ్రాంచీ, ఫిట్ కమిటీ, షిఫ్ట ఇంచార్జీలు హాజరు కావాలని కోరారు.

# జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్టోబర్ 8న జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి కోరారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదస్సును విజయవంతం చేయటం కోసం గ్రామ, మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు గట్ల రాజన్న, బొల్లి బాబు, నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, దోర్నాల రాజేందర్, అశోక్, సిరపంగ చంటి, ఒనపాకల కుమార్, మంద కిరణ్, సుమన్, రాజు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కార్మికులకు ఏఐటియుసి సన్మానం

*భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలను ఏఐటియుసి ఆద్వర్యంలో శుక్రవారం గని ఆవరణలో ఘనంగా సన్మానించారు. గనికి చెందిన ఎట్టి పుల్లయ్య, పర్వపల్లి మల్లయ్య, డి రాయమల్లు, టి నాగభూషనరాజులు ఉద్యోగ విరమణ చేయగా శాలువా కప్పి సన్మానం చశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి, నాయకుల ఎం రాయగట్టు, నవీన్‌కుమార్, ప్రభాకర్, బుద్దారపు రాయమల్లు, చంద్రయ్య, రమేష్, వీరన్న, నర్సయ్య, సత్తి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యంపై తనిఖీలు చేపట్టాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మద్యం వ్యాపారులు మద్యం కల్తీకి సిద్ధమవుతున్న క్రమంలో సంబందిత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కోమురయ్య భవన్‌లో శుక్రవారం మాట్లాడుతూ దసరా పండుగను ఆసరాగా చేసుకొని మద్యం వ్యాపారులు కల్తీ చేసే అవకాశం ఉన్నందున సంబందిత ఎక్సైజ్ అధికారులు తనీఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్న వ్యాపారులు సిండికేట్‌గా మారి కల్తీ చేసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

# ముగిసిన సైకిల్ యాత్ర

*మొగుళ్ళపల్లి, సెప్టెంబర్29, ప్రభాతవార్తః*



డిఎస్‌పి అధ్యక్షుడు డా.విశారదన్ మహరాజ్ చేస్తున్న స్వరాజ్య పాదయాత్ర200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా హన్మకొండ నుండి చేపట్టిన 50 కిమి ప్రేరణ సైకిల్ యాత్ర శుక్రవారం మండల కేంద్రంలో ముగిసింది. పాదయాత్రకు మద్దతుగా సైకిల్ యాత్ర చేపట్టిన డిఎస్‌పి రాష్ట్ర కమిటి సభ్యుడు మంద రమేశ్ మాట్లాడుతూ..ప్రపంచంలోనే ఎవరు చేయనటువంటి గొప్ప పాదయాత్ర స్వరాజ్య పాదయాత్ర అని, 10వేలకిలో మిటర్ల పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. ముగింపు కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కోత్తురి రవింద్ర, ఉపాధ్యక్షుడు నద్దునురి రాజుకుమార్ ముఖ్యఅతిదులుగా హజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జన్నె లక్ష్మణ్, అంబేధ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బండారి రామస్వామి, బండారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లించాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

బొగ్గు పరిశ్రమలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పిఎల్ఆర్ బోనస్‌ను రూ. 10 వేల చొప్పున చెల్లించాలని బిఎంఎస్ బొగ్గు గనుల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి శుక్రవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. డిల్లీలో కలసిన లక్ష్మారెడ్డి బొగ్గు రంగంలో శాశ్వత కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతలో భాగస్వాములవుతున్నందున వారికి కూడా బోనస్‌ను చెలి ంచుటకు చర్యలు తీసుకోవాలని కోరటం జరిగిందని భూపాలపల్లి ఏరియా బిఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ తెలిపారు.



# చండీహోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

*భూపాలపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు లలిత త్రిపుర సుందరిదేవిగా దర్శన మివ్వగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చండీ హోమం చేశారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు అయ్యారు.

# అప్పాజీపేటలో పోడు భూముల సర్వే

*పలిమెల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని అప్పాజీపేట గ్రామంలో శుక్రవారం తాసీల్దార్ స్రవంతి, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, బీట్ అధికారి శ్రీనివాస్, కమిటీ చైర్మన్ జాడీ మల్లయ్య అటవీ బీట్ పరిధిలోని పోడు భూములను సర్వే నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారి పోడు భూములను సర్వే నిర్వహించి వారికి తగు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పంచాయతీ కార్యదర్శి బింగి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# దేశవ్యాప్త జీవిత భీమా సంస్థ సిబ్బంది సమ్మె సక్సెస్

**- కేంద్ర ప్రభుత్వ ఆలోచనలు సరైనవి కావు**

**- వరంగల్ డివిజన్ లియాఫీ ట్రెజరర్ బెల్లంకొండ శ్రీనివాస్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

గత కొద్దిరోజులుగా జరుగుతున్న పాలసీదారులు మరియు ఏజెంట్ల సమస్యలను పరిష్కరించాలని వరంగల్ డివిజన్ లియాఫీ ట్రెజరర్ బెల్లంకొండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు లియాఫీ మహబూబాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు బానోత్ రామచంద్ర అధ్యక్షతన జరిగిన (రెస్ట్ డే)ధర్నాలో వరంగల్ డివిజన్ లియాఫీ ట్రెజరర్ బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్ఐసీ మేనేజ్‌మెంట్ ఏజెంట్ వ్యవస్థను నిరీ ర్యం చేసే కుట్రలో భాగంగా గత 30 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నప్పటి జీవిత భీమా సంస్థ మేనేజ్మెంట్ ఏజెంటు వ్యవస్థకు మరియు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల మంది ఏజెంట్లకు భంగం కలిగించే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించటం జరుగుతుందన్నారు. దేశవ్యాప్త సమ్మె చేయటం వలన ఆయా జిల్లాలో గల బ్రాంచ్‌లలో అట్లే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జీవిత భీమా సంస్థలో లావాదేవీలు పూర్తిగా స్థంభించాయి. ముఖ్యంగా పాలసీదారులకు పాలసీలపై బోనస్ పెంచి, పాలసీలపై జీఎస్టీ రద్దు పర్చాలని, కస్టమర్లకు సమర్థవంతమైన సేవలందించాలని అట్లే ఏజెంట్లను ప్రొఫెషనల్ ఏజెంట్లుగా గుర్తించాలని న్యాయమైన డిమాండ్లను కోరారు. ఈ సందర్భంగా లియాఫీ మహబూబాబాద్ బ్రాంచ్ సీనియర్ నాయకులు యర్నం శ్రీరాములు మాట్లాడుతూ ఎల్ఐసీ కార్యాలయం 1956లో స్థాపించి ఏజెంట్ల శ్రమతోనే భారతదేశం మొత్తంగా ఏకైక సంస్థగా గుర్తింపు పొందిన జీవిత భీమా సంస్థ అని కొనియాడారు. అట్లే ఎల్ఐసీ కార్యాలయంలో ఏజెంట్ల సమక్షంలో సీనియర్ ఏజెంట్ చౌడవరపు విద్యాసాగర్‌ను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యం వెంకటేశ్వర్లు, మహిపాల్ రెడ్డి, కొండాబత్తుల ఈశ్వర్ కుమార్, సురేందర్, రావిరాల పురుషోత్తం, ఎస్కె. మదార్, వెంకట రమణారెడ్డి, శ్రీనివాసాచారి, ఏబిబి చారి, సయ్యద్ రబ్బాని, రంగా నర్సింహారావు, ఖలీం, వెంకట్ రెడ్డి, పోతాల శ్రీనివాస్, బి. ఐలయ్య, పి. శ్రీనివాస్, వీరన్న, గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## హక్కుల కోసం ప్రాణత్యాగాలు చేసిన వారిని స్మరించుకుందాం

**- తెలంగాణ ప్రదేశ్ ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరం వీరస్వామి**

*మహబూబాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

అనేక సంవత్సరాలుగా ఎస్టీ రిజర్వేషన్ కోసం ఎరుకుల కులస్తులు అనేక పోరాటాలు చేసి రిజర్వేషన్ కొరకు వారి ప్రాణాలను సైతం త్యాగం చేసి రిజర్వేషన్ సాధించుకున్నామని, అలాంటి వారిని స్మరించుకోవాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరం వీరస్వామి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో జాతి ఆత్మగౌరవ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధించుకున్న రిజర్వేషన్లను ప్రతి ఒక్క ఎరుకుల జాతి బిడ్డ అనుభవించే విధంగా ఉన్నప్పుడే వారి త్యాగాలకు అర్థమని ఎస్టీ జాబితాలో ఎన్నో కులాలు ఉండగా ఎరుకుల కులస్థులు మాత్రం రిజర్వేషన్లకు దూరమవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎరుకుల కులస్తులను గుర్తించి హక్కులను కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం సంపత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాగం మల్లయ్య, మహేష్, రాంచంద్రు, శ్రీనివాస్, యాకయ్య, వీరభద్రం, వీరన్న, రాములు, సారంగం, వెంకన్న, తదితరులు ఉన్నారు.



## కులం పేరుతో పేదలను దోపిడీ చేస్తున్నారు

**- సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి పైండ్ల యాకయ్య**

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

పాలకులు కులాల పేరుతో పేద ప్రజలను దోపిడీ చేస్తున్నారని సిపిఐ



(ఎంఎల్) ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో కుల నిర్మూలన చైతన్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తుల ఆధారంగా ఏర్పడిన కులం క్షేమంగా బలపడితే తమ దోపిడీని యథావిధిగా కొనసాగించడానికి దేశంలోని బూర్జువా పాలకవర్గ పార్టీలు అనేక ఒప్పందాలు కుట్రలతో బిజెపి లాంటి హిందూ మత ముసుగులో బరితెగించి వ్యవహరిస్తుందన్నారు. జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధన సమాజం స్పూర్తితో దళితులపై దాడులు, హత్యలను ఖండిస్తూ నిరంతరం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట్ల కొమురయ్య, రాములు, వెంకన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## కులమత దురహంకారదారులకు వ్యతిరేకంగా పోరాడుదాం

*బయ్యారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

సమాజంలో మాహాత్మా జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరు కులమత దురహంకారదారులకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్దం కావాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో జ్యోతిరావుపూలే 149వ జయంతి స్పూర్తితో సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాస్తాల



## బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని బతుకమ్మ చీరల కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని సింగారం గ్రామ



శివారు ఇస్లావత్ తండా గ్రామ పంచాయితీలో సర్పంచ్ బోడ లక్ష్మణ్ నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వీరన్న, వార్డు సభ్యులు బానోత్ శ్రీను, ఇస్లావత్ మంగమ్మ, లునావత్ కిషన్, బానోత్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## జ్యోతిరావుపూలే పుణ్యదంపతుల ఆశయాల బాటలో నడవాలి

*గార్ల, సెప్టెంబర్30 ప్రభాతవార్త:*

నాడు మూఢనమ్మకాలు నమ్మకంగా పాటిస్తు అజ్ఞానంతో గీటురాయిగా నిబంధనలు పెట్టి స్త్రీలను ఇంటికే పరిమితం చేయడాన్ని వ్యతిరేకిస్తు ఇంటిలో మ్రగ్గిపోకుండా స్త్రీ చదువుకుంటే ఇంటికి వెలుగుతో పాటు సమాజానికి వెలుగు అందాలని, సమాజంలో పురుషునితో సమానంగా



స్త్రీనిలవాలని చదువులు నేర్పించిన పుణ్యదంపతులు జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే ఆశయాల బాటలో నేటియువత నడవాలని ఖమ్మం మాజి ఎంపి, తెరాస రాష్ట్రనాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరంకనకయ్య, ఎస్సి కార్పోరేషన్ మాజీఛైర్మన్ పిడమర్తిరవి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతిరావుపూలే సావిత్రబాయిపూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులగా పాల్గొని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సొసైటిఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్‌లు, తెరాస మండల నాయకులతో కలిసి ప్రారంభించి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. తొలుత మండల ప్రజలు, మహిళలు, నాయకులు పూలజల్లులు, టపాసులు పేల్చి గజమాలలతో ఆత్మీయంగా ఘనంగా స్వాగతం పలికారు. అమరవీరుల స్థూపానికి, అంబేద్కర్ విగ్రహానికి, జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మర్రిగూడెంలోని శ్రీవేటవెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన చర్చిని సందర్శించి, పక్షవాతంతో ఇంటికే పరిమితమైన కందుల యుగేందర్‌ను పరామర్శించి ఆర్థిక సహయం అందించారు. ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో టాపర్‌గా నిలిచిన తస్లీం ఇంటికి వెళ్ళి అభినందించి ఆర్థిక సహాయం అందించి భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో నిలవాలని ప్రోత్సహించారు. నూతన వధువరులకు నూతన దుస్తులను అందించి ఆశీర్వదించారు. తిర్లాపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన మాజిజడ్పిటిసి తేజ్యానాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలిపారు. మండలపరిధిలో మర్రిగూడెం, పుల్లూరు, ముల్కనూరు, సీతంపేట, పెద్ద, చిన్నకిష్టాపురం, శేరిపురం, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, పోచారం, తదితర గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి 50కుటుంబాలకు పైగా ఆయా కుటుంబాలను పరామర్శి ఆర్థిక సహాయం అందించి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యకర్తలకు ఎల్లవేళల అండగా నిలుస్తు కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీర బన్సిలాల్, భూక్యమోతిలాల్, ఎంపిటిసిలు భట్టునాగరాజు, తెరాస జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటి మాజిఛైర్మన్ భూక్య నాగేశ్వరావు, వీరేందర్, భాస్కర్, టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు షేక్ యాకూబ్‌పాష, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బుడిగమురళి, చాంద్‌మల్, పఠాన్, పి.కిషన్, జె.రమేష్, రవి, రాజశేఖర్, లెనిన్, రాంసింగ్, కార్యకర్తలు, భారిసంఖ్యలో అభిమానులు, తదితరులు వారి వెంట ఉన్నారు.

## వాయిదాపడిన మండల సర్వసభ్య సమావేశం

*గార్ల, సెప్టెంబర్30 ప్రభాతవార్త:*

మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో శుక్రవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపిడిఓ రవీందర్ శుక్రవారం ఒక ప్రటనటలో పెర్కోన్నారు. మండల పరిధి ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పూర్తి స్థాయిలో హాజరుకాకపోవడంతో వాయిదా పడినట్లు, తిరిగి సర్వసభ్య సమావేశం నిర్వహించే తేదిని త్వరలో ప్రకటిస్తామని ఆయన పెర్కోన్నారు.

# మండల కేంద్రంలో తెరాస యువగర్జన

### వేలాధిగా తరలివచ్చిన యువత
### యువతకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే

**నెల్లికుదురు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

స్వరాష్ట్ర సాధన తెలంగాణకోసం తన మేదాసంపత్తిని ఉద్యమాలకు అందచేసిన తెలంగాణ సుష్టికర్త ప్రొఫేసర్ జయశంకరన్‌ను యువత అదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి బారీ ర్యాలీతో సభాస్థలికి చేరుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డేన్‌లో మండల యూత్ అధ్యక్షులు జంగవంశీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన యువగర్జన సభకు ముఖ్య అతిధిగా విచ్చేయగా, అంతకు ముందు ఈ సందర్భంగా వేలాధిమంది యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ..వివేకానందుడు, పూలే, భగవత్‌సింగ్‌ల పోరాట స్పూర్తిని యువత కొనసాగించాలన్నారు. ఎమ్మెల్యేగా తమన నమ్మకంతో యువత పార్టీకోసం కష్టపడాలన్నారు. నమ్మకంతో పనిచేసిన వారికి వెనుకకు తిరిగి చూడడం ఉండదన్నారు. నేడు ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను భారతదేశంలోని రాష్ట్రాలన్నీ హర్షిస్తు, తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటున్నాయంటే అది కేసిఆర్ గొప్పతనం మా త్రమే అన్నారు . కేసిఆర్‌కోసం భారతదేశంలోని రాష్ట్రాలు ఎదిరిచూస్తున్నాయని, నేటి పరిస్థితుల్లో భారతదేశానికి కేసిఆర్ సేవలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి జెల్లా వెంకటేష్, రైతు బందు జిల్లా, మండల కోఆర్టీనేటర్లు బాలాజీనాయక్, కాసం వెంకేటశ్వర్‌రెడ్డి, పిఏసిఎస్ నెల్లికుదురు చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి, తెరాస మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కి ంగ్ అధ్యక్షులు యాసం రమేష్, ప్రధాన కార్యదర్శి దర్శనం బిక్షపతి, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, యూత్ జిల్లా అధ్య క్షులు యాళ్ల మురళిధర్‌రెడ్డి, యూత్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు చిర్ర యాకాంతం, గూదె వీరన్న, ఉపాధ్యక్షులు కొమ్మినేని సందీప్‌పటేల్, బండారు శ్రీనివాస్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, నామాల మహేష్, పెరూమాండ్ల ఉపేందర్, గోగుల ప్రశాంత్, జెల్ల ఉపేందర్‌లతో వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





## కేసిఆర్ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు మేలు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**నెల్లికుదురు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు మేలు జరుగుతందని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రత్తిరాంతండ, నల ్లగుట్టతండ గ్రామపంచాయతీల్లో ఆసరా పెన్షన్లు, బతుకమ్మ చీరెలను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలే ్య మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు, కులాలకు అతీతంగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక ఎదుగుదలకు చేయూతను అందిస్తుందన్నారు. అందులో బాగంగానే నేడు మత్స్యకార్మికుల ఉచిత చేపపిల్లల పంపిణీ, యాదవులకు గొర్రెల పంపిణీ, దళితులకు, గిరిజనులకు దళితబందు, రైతులకు రైతు బందు, రైతుబీమా ,24గంటల నాణ్యమైన విద్యుత్, రెండు పంటలకు ఎకరాకి రూ.10వేలతో పంట పెట్టుబడి వంటి అనేక నూతన సంక్షేమ పథకాలను అమలు చేస్తున ్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన మాత్రమే అన్నారు. కళ్యాణలక్ష్మి పథకంలో రూ.1లక్ష16వేలను లబ్దిదారులుగా అందచేస్తు వారి గుండెల్లో చెరగిని ముద్రవేసుకున్నారన్నారు. ప్రభుత్వం తెలంగాణలో అందచేస్తున్న పలు సంక్షేమపథకాలు పక ్కరాష్ట్రాలకు ఆధర్శంగా నిలుసు ్తన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి శ్రీనివాస రెడ్డి, రత్తిరాంతండ సర్పంచ్ బిక్కునాయక్, నల్లగుట్టతండ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు బీముడు, అర్‌ఎస్‌ఎస్ జిల్లా, మండల కోఆర్డీనేటర్లు బాలాజీ, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, తొర్రూరు ఎఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, ఎంపిడిఓ శేషాద్రీ, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ టాన్‌సింగ్, ఎంపిఓ పార్ధసారధి, తెరాస మండల పార్ట్ీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.



## తహాశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు ఆందోళన

**పెద్దవంగర, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

కోర్టు కేసులో ఉండి, తమకు వారసత్వంగా వచ్చిన భూమిని అధికారులు తమకు తెలియకుండా ఇతరులకు అక్రమంగా పట్టా చేశారని తహాశీల్దార్ కార్యాలయం ముందు పెట్రోల్ సీసాతో ఎడవెల్లి సతీష్ రెడ్డి కుటుంబంతో ఆందోళన దిగాడు. తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గట్లకుంట గ్రామానికి వెళ్లే దారిలో సర్వే నెంబర్ 541లో ఎకారం 22 గుంటల భూమి తమకు వారసత్వంగా వస్తుందని తెలిపారు. సమస్యను పలుమార్లు తహాశీల్దార్ దృష్టికి తీసుకెళ్లనా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే ఎలాంటి సమాధానం చేప్పడం లేదన్నారు. చేసేది లేక పెట్రోల్ సీసాతో ఆందోళన దిగినట్లు చెప్పారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం పోలిసులకు తెలియడంతో ఆ కుటుంబాన్ని స్టేషన్‌కు తరలించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని నచ్చజేప్పి ఆందళోనను విరమింపజేశారు. ఈ విషయంపై తహాశీల్దార్‌కు వివరణ కోరగా 2019లోనే వారి కుటంబ సభ్యులపై పట్టా అయి ఉందని వారే వేరే వ్యక్తలకు అమ్ముకోగా వారు స్లాట్ బుక్ చేసుకున్నారని అందుకే పట్టా చేశానని అన్నారు. వారి దగ్గర ఏదైనా ఆధారలుంటే కోర్టులో చూసుకోవాలన్నారు.



## వైకుంఠధామాన్ని ప్రారంభించిన సర్పంచ్

**పెద్దవంగర, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని చిన్నవంగర, బావోజీ తండా గ్రామాలలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామాలను శుక్రవారం సర్పంచ్ జలగం లక్ష్మీ, జమునగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చనిపోయిన వారిని ఖననం చేయాలంటే ఎన్నో కష్టాలు పడేవారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడ్డక చనిపోయిన వారిని ఖనానం చేయాడానికి ప్రజలు ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా ప్రతి గ్రామానికి వైకుంఠధామాలు ఉండాలని భావించి ఖనానం చేయాడానికి ప్రత్యేక ఏర్పాట్లతో ఏలోటు రాకుండా వైకుంటధామంలోనే అన్ని ఏర్పాట్లతో వైకుంఠధామాలు నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో జలగం శేఖర్, గోపాల్ ,పంచాయితీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.




## కుల నిర్మూలనతోనే అసమానతలు లేని సమాజం

**పెద్దవంగర, సెప్టెబంర్ 30, ప్రభాతవార్త**

సమాజంలో ప్రతి ఒక్కరూ కుల రహిత సహాజం కోసం ఉద్యమించాలని




అప్పుడే అసమానతలు లేని సమాజం సిద్దిస్తుందని సీపీఐ(ఎంఎల్) తొర్రుర్ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల అధ్యక్షుడు గుగులోతు పూల్‌సింగ్ అధ్యక్షతన కుల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పేరుతో పేదలను చీల్చుతున్న దోపిడి వర్గాలు బారతదేశంలో దోపిడి పాలకవర్గాలు పేదలను ఐక్యం కాకుండా కులాల పేరుతో చీల్చుతున్నారన్నారు. వృత్తుల ఆధారంగా ఏర్పడిన కులం క్షేమంగా బలపడి విస్తరించి మహావృక్షంగా ఎదిగిందన్నారు. పపంచంలో ఎక్కడ లేని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ భారత దేశంలో ఉందన్నారు. జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధన సమాజం స్పూర్తితో దళితులపై దాడులు హత్యలను ఖండిస్తూ నిరంతరం చైతన్యంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షం, అబ్బయ్య, సాంబయ్య, కోమురయ్య, వీరస్వామి, వెంకన్న, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గోన్నారు.

## బిసిసెల్ మండల అధ్యక్షుడిగా నరేష్

**పెద్దవంగర, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడిగా పోచంపల్లి గ్రామానికి చెందిన కనుకుంట్ల నరేష్‌ను నియమించారు. ఈ మేరకు నరేష్‌కు నియామక పత్రాన్ని మహాబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు మేకల వీరన్న తొర్రుర్‌లో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్య క్షుడికి, టిపిసిసి సభ్యులు ముత్తినేని సోమేశ్వర్ రావు, తొర్రుర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి సుధాకర్, తొర్రుర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమం రాజశేఖర్, చిన్నవంగర ఎంపిటిసి మెట్టు సౌజన్యనగేష్, యూత్ నాయకులు సంతోష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



## బతుకమ్మ చీరల కొనుగోలులో అవినీతి

**మహబూబాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**

ప్రభుత్వం చేనేత కార్మికుల ఉపాధి పేరిట కమీషన్లు ఒక మహిళకు పంపిణీ చేసే బతుకమ్మ చీరకు 50 రూపాయలు కొనుగోలు చేసి 1850 రూపాయలు చెల్లిస్తుందని బతుకమ్మ చీరల కొనుగోలులో అవినీతి జరగుతుందని మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు యల్ది మల్లయ్య గౌడ్ ఆరోపించారు. శుక్రవారం మహబూబాబాద్ మండలంలోని అమనగల్ గ్రామంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ పూజరి మంగమ్మ, జెడ్పీటీసి నునావత్ ప్రియాంకతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరల తయారీ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వారి అవినీత కోట్లలో ఉందన్నారు. ప్రభుత్వం మహిళలకు చీరలు పంపిణీ చేయకుండా వారి ఖాతాల్లో వెయ్యి రూపాయలు జమ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉపేందర్ యాదవ్, పూజారి వెంకన్న, ఏకసాయిలు, బాబా, సావిత్రమ్మ, భారతమ్మ, పద్మ, పాల్గొన్నారు.

# గీతన్న బంధు ప్రకటించాలి

## జిల్లా మహాసభల్లో డిమాండ్

*కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని నిరుపేద గౌడ గీతకార్మికులందరికీ 'గీతన్న బంధు' ప్రకటించాలని, కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థికసాయమందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన కల్లు గీత కార్మికసంఘం రెండవ జిల్లా మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్వాయిపాపన్న పోరాట చరిత్రను గౌడజాతి స్ఫూర్తిగా తీసుకొని హక్కుల కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రతినిధుల సమక్షంలో మొదట అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా సభాప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో రమణ మాట్లాడుతూ తమ సంఘంలో సభ్యులుగా ఉన్న గీతాకార్మికులందరికీ ద్విచక్రవాహనాలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల గీతకార్మిక కుటుంబాలు కల్లుగీత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని, గీత కార్మికుల సంక్షేమానికి రూ. 5వేల కోట్లు కేటాయించి ప్రతి సొసైటీకి ఐదెకరాల చొప్పున భూమిని కేటాయించాలని, కల్లుకు మార్కెట్ ఏర్పాటు చేసి నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేసారు. యాదగిరిగుట్టలో ఈనెల (అక్టోబర్) 19 నుండి మూడు రోజుల పాటు రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది గీతాకార్మికులను సమీకరించి సింహ గర్జన సభ నిర్వహిస్తామన్నారు. బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కోరారు. గౌడ గీతాకార్మికులందరూ రాజకీయాలకు అతీతంగా సంఘటితమై హక్కుల కొరకు పోరాడాలన్నారు. గౌడులు ఆర్థికంగా, సామాజింగా, రాజకీయంగా అభివృద్ధిని సాధించాలన్నారు. కవి, ప్రజాగాయకుడు మానుకోట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా మహాసభల్లో ప్రత్యేకతను సంతరించు కున్నాయి. ఈ మహాసభల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్న, చిలువేరు సమ్మయ్య, గౌని వెంకన్న, బబూరి ఉప్పలయ్య, మోడెం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ గందు సావిత్రమ్మ, పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, గోపా అధ్యక్షుడు కూటికంటి మధు, ఉపేంద్ర, మధు, సోమన్న, వీరస్వామి, మోహన్, అంజయ్య పాల్గొన్నారు.



# అన్నపూర్ణదేవిగా దుర్గామాత

## గూడూరులో అన్నదానం

*గూడూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. తొమ్మిది రోజుల పాటు రోజుకో రూపంలో అమ్మవారిని కొలుస్తున్న నిర్వాహకులు ఇప్పటి వరకు నాలుగు రోజులు దిగ్విజయంగా పూర్తి చేసారు. నవరాత్రుల్లో ఐదవ రోజైన శుక్రవారం అమ్మవారిని అన్నపూర్ణదేవి రూపంలో కొలుచుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం నింపారు. అన్నపూర్ణదేవి రూపంలో ఉన్న అమ్మవారిని అన్నపూర్ణాష్టకం, గిరిజాస్తుతితో నుతించారు. గూడూరులోని సనాతన శివాలయంలో, షిర్డి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా నర్సంపేట రోడ్డులోని బేకరి వద్ద నిర్వహిస్తున్న ఉత్సవాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంది. బేకరి యజమాని హరీష్ దుర్గామాత మాలధరణలో ఉండి మరికొంతమందితో కలిసి ఘనంగా పూజలు జరిపారు. పూనకాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని తీగలవేణి గ్రామంలో కూడా ఉత్సవ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారిని అన్నపూర్ణదేవి అవతారంలో అలంకిరించి పూజా కార్యక్రమాలు నిర్వహించిన నైవేద్యాలు సమర్పించారు.



# కోబల్‌తండాలో సిసిరోడ్డు పనులు ప్రారంభం

*గూడూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని కోబల్‌తండాలో సిడిపి నిధులతో మంజూరైన సిసిరోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల మండలంలోని ఎంపిటిసిల పరిధిలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తన సిడిపి నిధుల నుండి రూ.1.5 కోట్లతో పలు గ్రామాలలో సిసి రోడ్లు మంజూరు చేసారు. ఇందులో భాగంగా కోబల్‌తండాలో కూడా సిసి రోడ్డు నిర్మాణానికి రూ.4.99 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామంలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, పిఆర్‌డిఇ రాజలింగంలు శుక్ర వారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో కొత్తగా పెన్షన్ మంజూరైన వారికి కాసిం మంజూరు పత్రాలు, కార్డులు అందజేసారు. కార్యక్రమలో సర్పంచ్ మూడు కమలశ్రీనివాస్, ఎంపిటిసి కవితభాస్కర్, కుందూరు శోభన్‌రెడ్డి, రమేష్, కిషన్, వాగ్య , ఎఇ యశ్వంత్, మోతీలాల్, బాలు పాల్గొన్నారు.



# హక్కు పత్రాల ధరఖాస్తుల పరిశీలన

*గంగారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

పోడు భూములకు హక్కు పత్రాల మంజూరు కోసం గంగారం మండలం నుండి పోడు రైతులు చేసుకున్న ధరఖాస్తులను శుక్రవారం మండల ఎఫ్ఆర్‌సి కమిటి పరిశీలించింది. ఎఫ్ఆర్‌సి కమిటి చైర్మన్ బూర్క యాదగిరితో పాటు కమిటీ సభ్యుల సమక్షంలో తహసిల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఓ పులి వెంకటేశ్వర్లు, అటవీశాఖ అధికారులు గంగారం గ్రామంలో పోడు భూముల ధరఖాస్తులపై జాయింట్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో పోడు భూములకు హక్కు పత్రాల కొరకు ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి భూములను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించడం జరుగుతుందన్నారు. సర్వే సమయంలో ధరఖాస్తుదారులైన రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.



# కోరుకొండపల్లిలో బతుకమ్మ చీరెల పంపిణి

*కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో శుక్రవారం బతుకమ్మ చీరెల పంపణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల ఎనాథ్‌రెడ్డిల చేతుల మీదుగా మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కొరకు సిఎం కెసిఆర్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగెల్లి జ్యోతిశ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు పనికర కొమురమల్లు, పనికర యాకుమల్లు,బిరం రామ్మోహన్‌రెడ్డి, దాసరి మధు, ఉప్పల్‌రెడ్డి, నరసయ్య, అనిల్, విజేందర్, వెంకన్న, రమేష్, సుధాకర్, రామస్వామి, సైదులు, దేవేందర్, అయిలయ్య, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.




# ముక్తార్‌పాషా ఆశయాలను కొనసాగించాలి

*కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

అమరుడు ముక్తార్‌పాషా ఆశయాలను కొనసాగించాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు శివారపు శ్రీధర్ అనాన్నరు. ముక్తార్‌పాషా రెండవ వర్ధంతి సభను శుక్రవారం కేసముద్రం మార్కెట్‌యార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముక్తార్‌పాషా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గుండాలలో జన్మించిన ముక్తార్‌పాషా విద్యార్థిదశ నుండి విప్లవ రాజకీయాలు అలవరచుకొని కార్మికవర్గ పోరాటాల్లో పాల్గొని ఇఫ్టూ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగాడని అన్నారు. తన జీవిత కాలమంతా ప్రతిఘటన పోరాట పంథాను బలపరచి రివిజనిజానికి వ్యతిరేకంగా ఆంతరంగిక సిద్దాంత పోరాటం కొనసాగించాడన్నారు. టైల్స పరిశ్రమల్లో కార్మికులకు యూనియన్ స్థాపించి వేలాది మంది కార్మికులకు మెరుగైన వేతనాలు, సౌకర్యాలు సాధించాడని, ఇఫ్టూలో అంచెలంచెలుగా ఎదుగుతూ క్రమశిక్షణగల నాయకుడిగా పనిచేసారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి మదార్, సంజీవ, బిచ్చా, బాబు, రమేష్, ఉపేందర్, యాకుబ్‌పాషా, సాంబయ్య, రాజు, కిషన్, నరేష్, బాలు, రమేష్, రాజు పాల్గొన్నారు.

# తేజ్యానాయక్ మరణం కాంగ్రేస్‌పార్టికి తీరని లోటు

*గార్ల, సెప్టెంబర్30 ప్రభాతవార్త:*

కాంగ్రేస్‌పార్టి సీనియర్ నాయకులు, మాజి జడ్పిటిసి తేజ్యానాయక్ మరణం కాంగ్రేస్ పార్టికి తీరని లోటని ఆలోటును పూడ్చలేమని మహబూబాబాద్ జిల్లా మాజి పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్ అన్నారు. మండల పరిధి తిర్లాపురం గ్రామంలో తేజ్యానాయక్ దశదిన కర్మల కార్యక్రమంలో ఆయన జిల్లా, నియోజకవర్గ, మండల కాంగ్రేస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో, పార్టి బలోపేతానికి ఆయన చేసిన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి ప్రగాఢసానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా అద్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు ప్రసాద్‌నాయక్, మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, నియోజకవర్గ నాయకులు రాంచంద్రునాయక్, దళ్‌సింగ్, నియోజకవర్గ నాయకురాలు, ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, నాయకులు రూపాబాయి, సూరపురెడ్డి వెంకట్‌రెడ్డి, చిలకబాబు, రామకృష్ణరావు, శంషాద్‌బేగం, గంగా, నవీన్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.



## పస్రా పాఠశాలను అభివృద్ధి చేయడం అభినందించదగ్గ విషయం



### పూర్వ విద్యార్థుల కృషి ఆదర్శనీయం
### రూ.26 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు
### కలకుంట్ల వారి ఫ్యామిలీ ధాతృత్వం మరువలేనిది
### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** పూర్వ విద్యార్థులంతా కలిసి పస్రా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో పూర్వ విద్యార్థులంతా కలిసి గత సంవత్సరం మార్చి 23న బడి పండుగ కార్యక్రమంలో సమావేశమై పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. 1982-1983 విద్యా సంవత్సరం నుండి ఇప్పటి వరకు పూర్వ విద్యార్థులు కమిటీ గా ఏర్పడి పాఠశాలను అభివృద్ధి చేస్తున్నారు. పాఠశాలలో మొరం పోయించి గ్రౌండ్ లెవెల్ చేయడం, వేసవి కాలంలో స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు నిర్వహించారు. దీనితో విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని నిర్ణయించి పూర్వ విద్యార్థి కలకుంట్ల వెంకట రామారావును కోరగా ఆయన స్పందించి సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన తల్లిగారైన కలకుంట్ల లక్ష్మీ పేరున రూ. 26 లక్షలతో అన్ని ఏర్పాట్లతో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఓఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిటీ అధ్యక్షులు, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, కాట్రగడ్డ సతీష్ కుమార్ పర్యవేక్షణలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. కలకుంట్ల గోపాల్ రావు, కలకుంట్ల వెంకట రామారావు, కలకుంట్ల లక్ష్మణ్, రాజ్యలక్ష్మీలతో, జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, క్వాలిటీ విద్య కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి లతో పాటు పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు హాజరయ్యారు. కంప్యూటర్ ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాము చదివిన పాఠశాలను లక్షలాది రూపాయలతో బాగు చేస్తూ విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు చేసి విద్యార్థులకు అందించడం అభినందనీయమని అన్నారు. పస్రా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు తాము చదివిన పాఠశాలపై ఇంత శ్రద్ద పెట్టి అభివృద్ధి చేయడం ములుగు జిల్లాలోనే పలువురికి ఆదర్శ ప్రాయులని ఆయన పేర్కొన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు రూ. 26 లక్షలు విరాళంగా ఇచ్చినందుకు కలకుంట్ల కుటుంబానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఓఎసి కమిటీ సభ్యులు యార్లగడ్డ సతీష్, బుర్ర సురేందర్ గౌడ్, బండారు రమేష్, నర్సిరెడ్డి, క్రాంతి, సర్పంచ్ ముద్దబోయిన రాము, ఎస్ఎంసి వైస్ చైర్మన్, రిటైర్డు టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి
### రాష్ట్ర కమీషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్

**ములుగు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా. గుగులోతు శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలులో నిర్వహించిన అప్పీల్ హియరింగ్ లో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగిన దరఖాస్తుదారులు, పౌర సమాచార అధికారులతో 30 కేసులకు సంబంధించి విచారణను కమీనర్ నిర్వహించారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ 5 (1) 5 (2) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్ 4 (1) బి సమాచారాన్ని తప్పని సరిగా పొందుపరచాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా. గుగులోతు శంకర్ నాయక్ తెలిపారు. సమాచార హక్కు చట్టం 6 (1) ప్రకారం ప్రజలు కోరిన సమాచారాన్ని సెక్షన్ 7 (1) ప్రకారం 30 రోజుల్లో అందించాల్సిన బాధ్యత ఆయా శాఖల ప్రజా సమాచార అధికారులపై ఉందని అన్నారు. ఈ చట్టం విధులు, పరిధి రాష్ట్ర సమాచార కమీషన్ ద్వారా ఇప్పటి వరకు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. 30 రోజుల వ్యవధిలో కోరిన సమాచారం ఇవ్వని క్రమంలో 19 (1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకుంటే మొదటి అప్పిలేట్ అధికారి సమాచారం విచారణ చేపట్టిన ఇప్పించాల్సి ఉందని అన్నారు. మొదటి అప్పీలేట్ అధికారి నుండి సమాచారం పరిష్కారం కాని ఎడల సెక్షన్ 19 (3) ప్రకారం రాష్ట్ర సమాచార కమీషనర్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాకు సంబంధించిన 30 కేసుల విచారణ నిర్వహించి దరఖాస్తుదారులకు కోరిన సమాచారం సత్వరమే అందించే పరిష్కారం చర్యలు తీసుకున్నట్లు కమీషనర్ పేర్కొన్నారు. పౌర సమాచారం అధికారులు సెక్షన్ 4 (1) బి ప్రకారం 17 అంశాలతో కూడిన సమాచారం కార్యాలయంలో ప్రదర్శించాలని తెలిపారు. సెక్షన్ 4 (1) బి నిర్వహణ వల్ల కార్యాలయ సమగ్ర సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. సెక్షన్ 5 (1), 5 (2) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 38 వేల కేసుల్లో 30 వేల పై చిలుకు కేసులను, ములుగు జిల్లాలో 140 అప్పీళ్లకు గాను 90 అప్పీళ్లను పరిష్కరించామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వై.వి గణేష్, డిఆర్ఓ కె. రమాదేవి, కలెక్టరేట్ ఏ.ఓ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మేడారం ఇంకా అభివృద్ధి చెందాలి
### పూజారులు, స్థానికుల సమస్యలు కూడా పరిగణలోకి తీసుకోవాలి
### అసలు సమస్యలను గాలికి వదిలేస్తే ఎలా ..?
### –రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డా.శంకర్‌నాయక్



**తాడ్వాయి, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచిన మేడారం ఇంకా అభివృద్ధి చెందాలని అప్పుడే భక్తులకు మెరుగైన సౌకర్యం ఉంటుందని రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డా.శంకర్‌నాయక్ అన్నారు. మండంలోని మేడారాన్ని శుక్రవారం సందర్శించారు. దేవాదాయ శాఖ అదికారులు, పూజారులు, ఘనస్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మల దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. పూజారులు, స్థానికుల సమస్యలను పరిగణలోకి తీసుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. అదేవిదంగా అసలు సమస్యలను గాలికి వదిలేస్తే ఎలా .. అని అన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాల ఏర్పాటు విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పాలన్నారు. జాతర పరిసరాల్లో విడుదు చేసిన భక్తులకు సాగునీరు .. పారిశుద్ధ్య పనులు అంతర్గత రోడ్లు మెరుగ్గా ఉండాలన్నారు. అదేవిదంగా వచ్చే మినీజాతరకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయాలన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళాలని సూచించారు. మేడారం వచ్చిన భక్తులకు విడిది లేకపోవడంతో చెట్లకిందనే వంటవార్పు చేస్తున్నారని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో ఎండోమెంట్ అధికారులు రెండు నెలలకు ఒకసారి పూజారులు, గ్రామస్తులతో సమావేశమై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని అన్నారు. అభివృద్ధి పనులు చేపడితేనే మేడారం జాతర ప్రగతి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రాజేందర్, తాడ్వాయి తహసిల్దార్ శ్రీనివాస్, గోవిందరావుపేట తహసిల్దార్, ఆలయ సిబ్బంది మధు, రాజేశ్వరరావు, వీరన్న, పూజారులు మునేందర్, లక్ష్మణరావు, అధికారులు గుప్ప సమ్మయ్య, డోలువాయిద్య కళాకారులు పుల్లయ్య, నారాయణ, పోలీసులు పాల్గొన్నారు.

## పత్తికొనుగోళ్లను సమన్వయంతో నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పత్తికొనుగోళ్లను సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పత్తికొనుగోళ్లపై వ్యవసాయ మార్కెట్ అధికారులు సీసీఐ అధికాఉలు జిన్నింగ్ మిల్స్ యాజమాన్యం జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకలక్షా 40వేల ఎకరాలలో పత్తిపంట వేయడం జరిగిందని, ఎనిమిది లక్షలకు పైగా క్వింటాళ్లపత్తి వస్తుందని అంచనా ఉందన్నారు. రైతుపండించిన నాణ్యమైన పత్తికి ప్రభుత్వ మద్దతు ధర రూ.6300లు ఉండగా మార్కెట్‌లో 8వేలకు పైగా ఉందని తెలిపారు. రైతులు నష్టపోకూడదని ప్రభుత్వ ఉద్దేశమని, సీసీఐ ద్వారా కొనుగోలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే వ్యాపారులు కూడా రైతులకు మంచి ధర ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని అన్నారు. పత్తికొనుగోళ్లకు కావాల్సిన సదుపాయాలన్నీ మార్కెటింగ్ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు.

వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పత్తికొనుగోళ్ల జిన్నింగ్‌మిల్స్‌లో ఉండవలసిన సౌకర్యాలను పర్యవేక్షించేందుకు ఫైర్, ఎలక్ట్రికల్, లీగల్ మెట్రాలజీ సంబంధిత అధికారులు సంయుక్తంగా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని హమాలీ చార్జీలు తీసుకోబడవని బ్యానర్లతో ప్రదర్శింప చేయాలన్నారు. పత్తిని విక్రయించే రైతులు ఆధార్, బ్యాంక్ ఖాతా పుస్తకం, పట్టాదారు పాసుబుక్ తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. పత్తికొనుగోళ్లలో ఎటువంటి సమస్యలు లేకుండా సాధ్యమైనంత మేరకు సమన్వయంతో కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, వ్యవసాయ మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ, వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, మార్కెట్ సెక్రటరీ జీవన్‌కుమార్, సీసీఐ అధికారులు, జిన్నింగ్‌మిల్ యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధమ కొలమానం వ్యవసాయం
### జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి దేశాభివృద్ధికి ప్రధమ కొలమానమని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పంటకోత ప్రయోగాలపై వ్యవసాయ, వ్యవసాయేతర విస్తరణాధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పంటకోత ప్రయోగాలపై వృత్తి పరంగా సమగ్ర పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని, దేశ ఆర్థిక ప్రగతి కొలమానంలో వ్యవసాయ శాఖ భాగస్వామ్యం ప్రధానమని అన్నారు. పంట దిగుబడి అంచనా పద్దతులు, ప్రయోగాల ప్రణాళిక, దశలవారీగా పంటకోత ప్రయోగాలు, డేటా ఎంట్రీ సర్వే యాప్ పట్ల మరియు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఛత్రునాయక్, ముఖ్య ప్రణాళికాధికారి సుబ్బారావు, ఉద్యానవనాధికారి సూర్యనారాయణ, ఏడీఏలు, ఏవోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.